ప్రజాశక్తి
బుధవారం 22 జనవరి 2025 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

అంబేద్కర్ స్మృతివనాన్ని పరిశీలిస్తున్న మంత్రి వీరాంజనేయస్వామి

అంబేద్కర్ స్మృతివనం పెండింగ్ పనులు త్వరలో పూర్తి

మంత్రి వీరాంజనేయస్వామి

ప్రజాశక్తి - విజయవాడ : అంబేద్కర్ స్మృతివనం నిర్మాణ పనులు వేగవంతం చేస్తామని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను త్వరలోనే పూర్తి చేస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి చెప్పారు. విజయవాడలోని అంబేద్కర్ స్మృతివనాన్ని ఆయన మంగళవారం సందర్శించారు. మిగిలిపోయిన స్మృతివనం పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి వీరాంజనేయ స్వామి మీడియాతో మాట్లాడుతూ... నవ్యాంధ్ర రాజధానిలో దేశంలోనే అతిపెద్ద అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు గత టిడిపి ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అందుకనుగుణంగా అమరావతిలో స్థలం కేటాయించి నిర్మాణ పనులు కూడా ప్రారంభమయ్యాయన్నారు. అయితే తదనంతర పరిణామాల నేపథ్యంలో గత ప్రభుత్వం ఆ ప్రాజెక్ట్‌ను పక్కన పెట్టి, విజయవాడలో ఏర్పాటు చేసిందన్నారు. పనులు పూర్తికాకముందే ప్రారంభించి ప్రజలను మోసం చేశారన్నారు. ఈ ప్రాజెక్టుకి సంబంధించి చాలా పనులు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. పెండింగ్ పనులను త్వరలోనే పూర్తి చేస్తామని చెప్పారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా చంద్రబాబు పనిచేస్తున్నారని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతోందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అరకొర నిధులు

- అభివృద్ధికి నోచని ప్రభుత్వ పాఠశాలలు
- విడుదలకాని పిఎం ఎస్ఆర్ఐ నిధులు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతామని ప్రభుత్వాలు చెబుతున్న మాటలు ఆచరణలో అమలుకావడంలేదు. జిల్లావ్యాప్తంగా అనేక పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు కరువయ్యాయి. ఈనేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి స్కూల్‌ఫర్ రైజింగ్ ఇండియా (పిఎం ఎస్ఆర్ఐ)లోనూ అన్ని పాఠశాలలకు అవసరమైన నిధులు పూర్తి స్థాయిలో విడుదల చేయలేదు. దశలవారీగా మిగిలిన పాఠశాలలకు నిధులు విడుదల చేస్తామని కేంద్రం చెబుతోంది. జిల్లాలో మొత్తం 1361 పాఠశాలలున్నాయి. పిఎం ఎస్ఆర్ఐ కింద కృష్ణాజిల్లాలో 27 పాఠశాలలను మాత్రమే గుర్తించారు. వీటికి రూ.5.22 కోట్లు మంజూరయ్యాయి. అయితే ఈ మొత్తంలో రూ. 2.39 కోట్లను మాత్రమే ప్రభుత్వం విడుదల చేసింది. ఈనేపథ్యంలో అన్ని పాఠశాలల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు ఎప్పటికి సమకూరుతాయో తెలియని పరిస్థితి నెలకొంది. అదనపు తరగతి గదులు, పాఠశాలల చుట్టూ ప్రహరీ గోడలు, రసాయన, భౌతిక, సాంఘిక శాస్త్రం పాఠ్యాంశాల బోధనకు అవసరమైన ప్రయోగశాలల నిర్మాణం, గ్రంథాలయం, విద్యుత్, తాగునీరు, ఆటస్థలాల అభివృద్ధి తదితర విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు ఆయా పాఠశాలల్లో కల్పించాల్సి ఉంది. దీనికి అధికారులు ప్రణాళికలు రూపొందించించారు.

జిల్లాలో ఎంపికైన పాఠశాలలు ఇవే

పెనమలూరు, పెనుమాక, ఈడుపుగల్లు, గొల్లనపల్లి, కానుమోలు, ఆకునూరు, తాడంకి, మొవ్వ, ఘంటసాల, చల్లపల్లి, అవనిగడ్డ, నాగాయలంక, మోపిదేవి, స్వతంత్రపురం, చిన్నాపురం, చిలకలపూడి, మల్లవోలు, పామర్రు, నందివాడ, కౌతవరం, బిజికె 20వ వార్డు, బంటుమిల్లి, పోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలతోపాటు గుడివాడ ఎకెటిపిఎంపిఎల్ బాలికల ప్రాథమికోన్నత పాఠశాల,

మోటూరు, జిబిపర్రు ఎపిఎస్‌డబ్ల్యూఆర్‌సి జూనియర్ కాలేజీలను పిఎం ఎస్ఆర్ఐ కింద ఎంపిక చేశారు. 27 పాఠశాలల్లో క్రీడా ప్రాంగణాలు అభివృద్ధికి రూ.1.35 కోట్లకుగాను రూ.57 లక్షలు, ప్రాథమిక అవసరాలకు రూ.29.50 లక్షలు, 23 పాఠశాలల్లో ల్యాబ్‌ల అభివృద్ధికి రూ.3.58 కోట్లకుగాను రూ.1.82 కోట్లను కేంద్రం విడుదల చేసింది. ఒక్కో పాఠశాలలో క్రీడా ప్రాంగణం అభివృద్ధికి రూ.5 లక్షలు, ల్యాబ్‌లకు రూ.15.58 లక్షలు మంజూరు చేసింది.

పూర్తయ్యేదెప్పుడో ?

పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు గత వైసిపి ప్రభుత్వం 'నాడు-నేడు' పథకాన్ని తీసుకు వచ్చింది. దశల వారీగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తామని ప్రకటించింది. జిల్లాలో మొదటి దశలో 587, రెండో దశలో 360 పాఠశాలలు, మిగిలిన పాఠశాలలను మూడో దశలో అభివృద్ధి చేస్తున్నామని ప్రకటించింది. అయితే ఈ పథకంలో మొదటి దశలో ప్రారంభించిన అనేక అభివృద్ధి పనులు ఇప్పటికీ అసంపూర్తిగానే మిగిలిపోయాయి. తాజాగా కేంద్ర పథకంలోనూ దశలవారీగా మౌలిక వసతులు కల్పిస్తామనే పేరుతో పాఠశాలలకు అరకొరగానే నిధులు విడుదల చేసింది. ఈ నేపథ్యంలో పూర్తి స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు ఎప్పటికి సమకూరతాయో తెలియని పరిస్థితి నెలకొంది.

218 కిలోల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు టోల్ ప్లాజా వద్ద 218 కిలోల గంజాయిను, గంజాయిని తరలిస్తున్న రెండు కార్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.30 లక్షల వరకు ఉంటుంది. ఎసిపి తిలక్ మీడియాకు వెల్లడించిన వివరాల ప్రకారం... ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమిషనర్‌కు వచ్చిన సమాచారం మేరకు జగ్గయ్యపేట సిఐ పి.వెంకటేశ్వర్లు, వత్సవాయి ఎస్ఐ ఉమామహేశ్వరరావు తమ సిబ్బందితో కలిసి చిల్లకల్లు టోల్‌ప్లాజా సమీపంలో వాహన తనిఖీలు నిర్వహించారు. గంజాయి తరలిస్తున్న రెండు కార్లు, నలుగురు వ్యక్తులను గుర్తించారు. నిందితులను అదుపులోకి తీసుకుని వారివద్ద నుండి సుమారు 218 కిలోల గంజాయి (109 ప్యాకెట్లు - ఒక్కొక్కటి 2 కిలోలు)ని, గంజాయి తరలింపునకు ఉపయోగించిన రెండు కార్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను అరెస్ట్ చేశారు. నిందితులు అనకాపల్లి జిల్లాకు చెందిన వారుగా గుర్తించారు. అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం బెన్న భూపాలపట్నం గ్రామానికి చెందిన బియ్యాల నాగేశ్వరరావు, అనుమాల ప్రసాద్, రావికమతం మండలం మరుపాక గ్రామానికి చెందిన తలారి రమణ, నర్సీపట్నం మండలం పాత బైపు రెడ్డి పాలెం గ్రామానికి చెందిన బైపు రెడ్డి ఎల్లయ్యను పోలీసులు అరెస్టు చేశారు. ఒరిస్సా సరిహద్దు తండాల్లో గంజాయి కొనుగోలు చేసి రెండు కార్లలో నర్సీపట్నం నుండి హైదరాబాద్‌కు తరలిస్తుండగా, నిందితులు పట్టుబడ్డారు. జగ్గయ్యపేట సిఐ వెంకటేశ్వర్లు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయి, చిత్రంలో నిందితులు (కింద కూర్చున్నవారు)

నేడు 'రాష్ట్ర సమగ్రాభివృద్ధి - ప్రత్యామ్నాయ విధానాలు'పై సదస్సు

ప్రజాశక్తి - విజయవాడ : సిపిఎం రాష్ట్ర 27వ మహాసభ సందర్భంగా బుధవారం ఉదయం 10 గంటలకు 'రాష్ట్ర సమగ్రాభివృద్ధి - ప్రత్యామ్నాయ విధానాలు" అన్న అంశంపై సదస్సు జరుగుతుంది. విజయవాడ రాఘవయ్యపార్క్ సమీపంలోని బాలోత్సవ భవన్ రెండో అంతస్తులో జరిగే ఈ సదస్సులో ఉపన్యాసకులుగా మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ వి.అంజిరెడ్డి పాల్గొంటారు.

లెనినిజం అజేయం, స్ఫూర్తిదాయకం

- శత వర్ధంతి ముగింపులో వక్తలు

ప్రజాశక్తి - విజయవాడ : ప్రపంచ ప్రప్రథమ సోషలిస్టు రాజ్య నిర్మాత, విప్లవ యోధుడు కామ్రేడ్ విఐ లెనిన్ శత వర్ధంతి ముగింపు (101 వర్ధంతి) సందర్భంగా మంగళవారం ఉదయం విజయవాడ లెనిన్ సెంటరులోని లెనిన్ విగ్రహానికి వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాల నేతలు నివాళులర్పించారు. అనంతరం కార్ల్ మార్క్స్, ఎంగెల్స్, లెనిన్ విగ్రహాల కమిటీ కన్వీనర్ బుడ్డిగ జమీందార్ అధ్యక్షతన సభ జరిగింది. ప్రపంచ వ్యాప్తంగా కార్మిక వర్గానికి, ప్రజానీకానికి లెనినిజం అజేయంగా నిలిచిందని, పెట్టుబడిదారీ వ్యవస్థ, దోపిడీ దారులకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమాలకు సోషలిస్టు రాజ్యనిర్మాత విఐ లెనిన్ ఒక స్ఫూర్తిదాయకమని వక్తలు ఉద్ఘాటించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ తరతరాల మానవ జాతికి లెనిన్ స్ఫూర్తిదాయకమని చెప్పారు. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ మాట్లాడుతూ మతవాద, మితవాద శక్తులను ఎదుర్కోవాలంటే సైద్ధాంతికంగా, వామపక్ష భావజాలాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. ఎస్‌యూసీఐ నాయకులు అమర్‌నాథ్ మాట్లాడుతూ, నేడు ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యల పరిష్కారం లెనినిజం, మార్క్సిజంతోనే సాధ్యమని స్పష్టంచేశారు. ప్రజాసాహితి నుంచి దివికుమార్, సీపీఐ(ఎంఎల్) ముప్పాళ్ల భార్గవశ్రీ, ఇఫ్టూ రాష్ట్ర కార్యదర్శి పోలారి తదితరులు మాట్లాడుతూ మార్క్సిజం, లెనినిజం ఉద్యమ మార్గదర్శకాలను చూపిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, వై.వెంకటేశ్వరరావు, ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ, రాష్ట్ర నాయకులు దడాల సుబ్బారావు, దోనేపూడి కాశీనాథ్, సిపిఐ రాష్ట్ర నాయకులు వై.చెంచయ్య, నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఎం.రామకష్ణ, రాఘవాచారి ట్రస్ట్ నుంచి అక్కినేని చంద్రారావు, శ్రీశ్రీ ప్రింటర్స్ నుంచి విశ్వేశ్వరరావు, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి అంద్ర మాల్యాద్రి, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. లెనిన్ సెంటరులోనే సాయంత్రం 'ఆట - పాట - మాట', సందేశాల కార్యక్రమం నిర్వహించారు.

లెనిన్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వామపక్షాల నేతలు

రోడ్డు విస్తరణ బాధితులకు నష్టపరిహారం కోరుతూ సిపిఎం నిరసన

ప్రజాశక్తి - మైలవరం : రహదారి విస్తరణలో భాగంగా నివాస గహాలు కోల్పోయిన బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. మైలవరం మండలం వెల్వడం గ్రామంలో బాధితులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సి హెచ్ సుధాకర్ మాట్లాడుతూ 2016లో

మైలవరం నుండి నూజివీడు వరకు కోట్లాది రూపాయలతో రోడ్డు విస్తరణ చేపట్టారని, దీంతో ఎంతోమంది తమ నివాస గహాలను కోల్పోయారని తెలిపారు. బాధితులకు ఇప్పటి వరకు నష్టపరిహారం ఇవ్వలేదన్నారు. రోడ్డు విస్తరణ జరిగి తొమ్మిదేళ్లు గడిచినా రెవెన్యూ, ఆర్‌అండ్‌బి అధికారుల వద్ద అలైన్మెంట్ రిపోర్టు లేకపోవడంతో శోచనీయమన్నారు. అధికారులు, రాజకీయ నాయకులు కుమ్మక్కయి జేబులు నింపుకున్నారని విమర్శించారు. గతంలో సిపిఎం ఆధ్వర్యంలో బాధితుల తరపున చేసిన పోరాట ఫలితంగా కొంతమందికి నష్టపరిహారం వచ్చిందని తెలిపారు. అయితే వెల్వడం, చంద్రాల గ్రామాల్లో మరికొందరికి నేటికీ నష్టపరిహారం రాలేదన్నారు. అధికారులు స్పందించి మిగిలిన వారికి వెంటనే నష్టపరిహారం అందేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ఆర్.రమేష్ బాబు, వెల్వడం గ్రామ కార్యదర్శి పి.నాగేశ్వరరావు, మండల నాయకులు సంధి పాము ఇసాక్, బాధితులు అనిల్ కుమార్, చనుమోలు సత్యనారాయణ, అటగిరి జమలయ్య, పద్మ, సాయి, సీతారావమ్మ తదితరులు పాల్గొన్నారు.

తిరువూరు ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటుకు కృషి : ఎంఎల్ఎ కొలికపూడి

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు ప్రాంతంలో చిన్న పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని ఎంఎల్ఎ కొలికపూడి శ్రీనివాసరావు తెలిపారు. ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడుతూ ఎంతోమందితో పరిశ్రమలు, వ్యాపారాలు పెట్టించే కార్యక్రమం ప్రారంభమైందన్నారు. సిఎం చంద్రబాబు తిరువూరు నియోజవర్గంలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఈ మేరకు విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ఈ ప్రాంతంలో ఇండస్ట్రియల్ పార్క్, లెదర్ పార్కు ఏర్పాటుకు తీవ్రస్థాయిలో కషి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ భూములు ఎక్కడున్నాయో వివరాలు సేకరించాలని ప్రభుత్వం సూచిందని, ఈ నేపథ్యంలో ఎంపి శివనాథ్ నేతృత్వంలో తిరువూరు పరిసరాల్లో ప్రభుత్వ భూముల వివరాలను సేకరించి అందజేసినట్లు తెలిపారు. ఎంపీ నాయకత్వంలో నియోజకవర్గాన్ని పారిశ్రామిక హబ్‌గా అభివద్ధి చేస్తామన్నారు. ప్రతి ఇంటి నుండి ఒకరిని వ్యాపారవేత్తను తీర్చిదిద్దేలనే చంద్రబాబు ఆశయానికి అనుగుణంగా కృషి చేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో విద్యావంతులైన 50 మంది నిరుద్యోగులను గత నెలలో హైదరాబాద్‌కు పంపి 'ఎన్ఐఆర్డీ' ద్వారా వివిధ చిన్నపాటి పరిశ్రమల పట్ల అవగాహన కలిగించేందుకు ప్రయత్నించామని తెలిపారు. ఎన్ఐఆర్‌డి బృందం ఏ.కొండూరు మండలంలో ఒక క్లస్టర్ ఏర్పాటు చేయబోతోందని తెలిపారు.

బిజెపి ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షునిగా అడ్డూరి బాధ్యతలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : బిజెపి ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షునిగా నియమితులైన అడ్డూరి శ్రీరామ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, ఎంపి సిఎం ఎంఎల్‌ఎ సుజనా చౌదరి, రాష్ట్ర నాయకులు వేటుకూరి సూర్యనారాయణ రాజు, పాతూరి నాగభూషణం, యామినీ శర్మ, పైలా సోమినాయుడు, బొడ్డు నాగలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యాలయం నుండి రాష్ట్ర కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.

BEFORE THE HONOURABLE COURT OF THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL - CUM-ADDITIONAL DISTRICT JUDGE, AT VIZIANAGARAM
M.V.O.P. 316/2023 :: I.A. /2024

Between:
Gokada mangamma and others ....Petitioners
And
M. Raja and others ......Respondents

R-1. M. Raja S/o Bhaskararao, aged 43 years, Hindu, lorry driver A.P.07 TN 4444, r/o D.No.217, V.Ramaswamy street, Ramavarappadu, Vijayawada.

NOTICE

Please take notice that the above O.P., stands posted to **18-02-2025** for notice to the 1st respondent. You should appear in person or through an advocate at **10-30 AM** on the above said date in the above court.

If you to appear on the said date the above matter will be decided expartee.

U.V. RAJESH
Advocate for the petitioner
VIZIANAGARAM

మహారాజశ్రీ గుంటూరు 4వ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
ఐ.ఎ.నెం.2/2024 ఇన్ ఓ.యస్.నెం.126/2019

బిట్వీన్:
మైనేని శివ నాగేశ్వరరావు...పిటీషన్ రు/ప్రతివాది
మరియు
అచ్యుత నీలిమ .....రెస్పాండెంటు/వాది
టు,
అచ్యుత నీలిమ,భర్త.శ్రీనివాస రావు,నివాస డోర్ నెం.7-3-10, రాఘవరెడ్డి వీధి, విజయవాడ సిటీ, కృష్ణా జిల్లా.

పై కోర్టులో పై నెంబరు దావా డిక్రీ అయిన దరిమిలా సదరు డిక్రీని రద్దు పరిపించమని ఐ.ఎ.నెం. 2/2024 పిటీషన్ దాఖలు చేసి రెస్పాండెంటు /వాదికి కోర్టు ద్వారా రెండు పర్యాయములు నోటీసులు పంపించినను వాయిదాలు తెలిసి నోటీసులు తీసుకొనందున శ్రీ కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది.03-02-2025కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని, మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

మట్టుపల్లి వెంకట సుబ్బారావు,
పిటీషనరు/ప్రతివాది తరపు అడ్వకేట్,
అరండల్ పేట 9వలైను, గుంటూరు.

మహారాజశ్రీ 11వ అదనపు జిల్లా కోర్టు, కృష్ణాజిల్లా, గుడివాడ
ఐ.ఎ. 277/2024 ఇన్ ఎ.ఎస్.నెం. /2024

బిట్వీన్ :
1) బొబ్బా సాంబశివరావు
2) బొబ్బా పద్మావతి ... పిటీషనర్లు
మరియు
1) బొబ్బా వెంకటకృష్ణ రాజశేఖర్
2) దాసరి మురళీకృష్ణ తండ్రి : జయప్రసాదరావు, హిందువు, వయస్సు 53 సం॥లు, వ్యవసాయం, ఆముదాలపల్లి గ్రామం, ఉంగుటూరు మండలం, కృష్ణాజిల్లా. ..... రెస్పాండెంట్లు

పై నెంబరు పిటీషన్‌లో రెస్పాండెంటు నెం.2కి నోటీసు పేపరు ప్రకటన ద్వారా సర్వు చేయించుటకు పిటీషన్‌ను శ్రీ కోర్టువారు ది. 3-2-2025వ తేదీకి వాయిదా వేసియున్నారు.సదరు పై తేదీన రెస్పాండెంటు నెం.2 స్వయంగా గానీ, వారి అడ్వకేటుగారి ద్వారా గానీ ఉదయం 10-30 గం.లకు పై కోర్టులో హాజరు కావలెను. అట్లు హాజరు కాని యెడల పై నెంబరు గల పిటీషన్ రెస్పాండెంటు నెం.2 పరోక్షమందు వారికి వ్యతిరేకంగా తీర్మానించబడునని యిందుమూలంగా తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం)

గుడివాడ
తేది:21-1-2025

కె.వి.రామకృష్ణారెడ్డి,
అడ్వకేట్, గుడివాడ.
సెల్ : **9490881180**

గ్రామపంచాయతీ కార్యాలయం, కపిలేశ్వరపురం
టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. 03/2025 **తేది : 21-01-2025**

కృష్ణాజిల్లా, పమిడిముక్కల మండలం, కపిలేశ్వరపురం గ్రామపంచాయతీ నందు ఈ దిగువ తెలిపిన పనులకు కాంట్రాక్టు పద్ధతిపై పని చేయుటకు కపిలేశ్వరపురం గ్రామపంచాయతీ కార్యాలయం నందు 15-02-2025 ఉదయం 12 గం.ల నుండి 1 గం. వరకు సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు 2 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. సదరు టెండరు కార్యదర్శి వారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ స్వీకరించబడును. ఇతర విషయములు ఆఫీసు పనివేళల యందు తెలుసుకొనవచ్చును. టెండరు ధరావత్తులు చెల్లించని వారి టెండర్లు స్వీకరించబడవు.

వ.నెం.	పనివివరములు		కాలము	ధరావత్తు
1.	ఎలక్ట్రీషియన్	- 01	ది. 01-04-2025 నుండి ది.31-03-2026 వరకు	రూ.500
2.	ట్యాంక్ ఆపరేటర్లు	- 04		
3.	ట్రాక్టర్ డ్రైవర్	- 01		
4.	స్వీపర్లు	- 06		
	మొత్తము	12		

నోట్ : 1) నెలవారీ జీతములు గ్రామపంచాయతీ నిధుల సౌలభ్యతను బట్టి చెల్లించబడును.

సం/- టి.వి.ఎస్.ఆర్.కె.ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి,
కపిలేశ్వరపురం, పమిడిముక్కల మండలం

గ్రామపంచాయతీ కార్యాలయం, జయంతిపురం
టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. 03/2024-25 **ది. 20-01-2025**

ఎన్‌టిఆర్ జిల్లా, జగ్గయ్యపేట మండలం, జయంతిపురం గ్రామపంచాయతీ పరిధిలో 2025-26 సం॥కు అనగా ది. 01-04-2025 నుండి 31-3-2026 వరకు కాంట్రాక్టు పద్ధతిపై ఈక్రింది షెడ్యూలు దాఖలా పనులు నిర్వహించుటకు గాను ది. 05-02-2025వ తేదీ మధ్యాహ్నం 2 గం.ల వరకు పంచాయతీ కార్యదర్శి వారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచే గానీ సీల్డు టెండర్లు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 3-00 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డుటెండర్లు తెరువబడును. మిగిలిన వివరాలు ఆఫీసు పనిచేయువేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనివివరము	కాలపరిమితి	డిపాజిటు
1.	పారిశుధ్య నిర్వహణకు గాను 2 మంది వ్యక్తుల సేవలు (స్వీపర్, డ్రైయిన్ క్లీన్), వీధిదీపముల రిపేరు పనులు 1 వ్యక్తి సేవలు మరియు మంచినీటి సరఫరా నిర్వహణ పనులకు 3 మంది వ్యక్తుల సేవలు మొత్తంగాను రోజు 1 కి 6 మంది వ్యక్తుల సేవలు	01-04-2025 నుండి 31-03-2026 వరకు (ఒక సంవత్సర కాలము)	రూ.1000/-

గమనిక : 1) గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును.

సం/- ఎల్.నరసింహారావు
సర్పంచ్
గ్రామపంచాయతీ, జయంతిపురం

సం/- ఎస్‌కె.ఇమామ్‌సాహెబ్
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, జయంతిపురం

గ్రామపంచాయతీ కార్యాలయం, బిళ్ళపాడు
టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. 01/2025 **ది. 21-01-2025**

కృష్ణాజిల్లా, గుడివాడ మండలం, బిళ్ళపాడు గ్రామ పంచాయతీకి 2025-26 సం॥నకు ఈ దిగువ ఉదహరించిన షెడ్యూల్ దాఖలా కాంట్రాక్టు లేబరు పనులు చేయుటకు ది. 31-01-2025న మధ్యాహ్నం 12-00 గం.ల వరకు బిళ్ళపాడు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి గారిచేగాని వారి అనుమతి పొందిన వారిచేగాని సీల్డు టెండర్లు స్వీకరించబడును. తదుపరి అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో మధ్యాహ్నం 01-00 గం.లకు సీల్డు టెండర్లు తెరువబడును. మిగిలిన వివరములు ఆఫీసు పనిచేయు వేళల యందు తెలుసుకొనవలెను.

వ.నెం.	పనివివరము	కాలపరిమితి	డిపాజిటు
1.	మంచినీటి సరఫరా నిర్వహణకు ముగ్గురు వ్యక్తుల సేవలు	01-04-2025 నుండి 31-03-2026 వరకు	3000
2.	స్వీపర్ (పారిశుధ్య పనుల నిర్వహణకు)	01-04-2025 నుండి 31-03-2026 వరకు	1000
3.	వీధి దీపాల నిర్వహణ పనుల నిమిత్తం	01-04-2025 నుండి 31-03-2026 వరకు	1000

గమనిక : 1) ధరావత్తుగాని, హామీపత్రం గాని జతపరచవలెను. 2) నిధుల నిల్వలను బట్టి పేమెంటు చేయబడును. 3) గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 4) టెండర్లు ఆమోదించుటకు, నిలుపుదల చేయుటకు పంచాయతీ కార్యదర్శి గారికి పూర్తి అధికారం కలదు.

సం/- శ్రీమతి బోలెం అనంతలక్ష్మి
ప్రత్యేక అధికారి
గ్రామపంచాయతీ, బిళ్ళపాడు

సం/- శ్రీ వి.హరికృష్ణ
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, బిళ్ళపాడు

यूनियन बैंक ऑफ इंडिया
भारत सरकार का उपक्रम
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
నున్న శాఖ, ప్రజా వైద్యశాల దగ్గర, నున్న, యన్.టి.ఆర్. జిల్లా-521212,
ఫోన్ : **83558 14441** మెయిల్ : ubin0814440@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియజేస్తూ ప్రకటన (30 రోజుల నోటీస్)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క నిబంధన 6(2)/8(6) ప్రకారం)
ఋణగ్రహీతలు మరియు స్థిరాస్తి వివరములు

ఋణగ్రహీత(లు) మరియు తనఖాదారు/హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1) **యస్.వి.ఆర్ ఇండస్ట్రీస్,** ఆర్.యస్. నెం. 110/1, గెయిల్ కాంపౌండ్ దగ్గర, చొప్పరమెట్ల గ్రామం, ఆగిరిపల్లి మండలం, కృష్ణాజిల్లా, ఏ.పి., 2) శ్రీ యలవర్తి రవి, తండ్రి: గాబ్రియేల్, 3) శ్రీమతి వీరమ్మ, భర్త : రవి, 42-51-17, అజిత్‌సింగ్ నగర్, విజయవాడ, కృష్ణాజిల్లా, ఏ.పి-520015.

స్థిరాస్తి వివరములు: ఏలూరు జిల్లా-521211, ఆగిరిపల్లి మండలం, చొప్పరమెట్ల గ్రామం, గెయిల్ గ్యాస్ కంపెనీ దగ్గర, ఆర్.యస్. నెం. 110/1 కలిగి 968 చ॥గ॥ల వ్యవసాయ భూమి మరియు పారిశ్రామిక ప్రాంతం మధ్య ఆమోదించబడని ఖాళీ స్థలం. దీనికి సరిహద్దులు: **తూర్పు:** కె.తిరుపతిరావు గారి ఆస్తి, **దక్షిణం:** యమ్. ముక్తేశ్వరరావు గారి ఆస్తి, **పశ్చిమం:** డొంక **ఉత్తరం:** ఆర్. సాంబ శివ రావు గారి ఆస్తి.

విషయం: సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002లో కింద శ్రీ యలవర్తి రవి, బ్యాంక్‌కి చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించనందున తన ఆస్తి అమ్మకమునకు పెట్టియున్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రజా వైద్యశాల దగ్గర, నున్న, యన్.టి.ఆర్. జిల్లా-521212 సెక్యూర్డ్ క్రెడిటార్, ఫైనాన్షియల్ అసెట్ సెక్యూటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ సెక్షన్ 13(2) కింద **08-11-2017** నాటి డిమాండ్ నోటీసు మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 అమలు చేయడం జరిగింది. అందులో నిర్దేశించిన గడువులోగా బకాయిలను చెల్లించమని మీకు కోరడం జరిగినది.

ది.12-11-2018న సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్ 2002లోని 6/8 నిబంధనతో చదివిన చట్టంలోని సెక్షన్ 13(4) కింద మీరు నిర్దేశించిన వ్యవధిలో విక్రయ నోటీసును పాటించడంలో విఫలమైనందున, అధీకృత అధికారి సురక్షిత ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు.

సురక్షితమైన ఆస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా, మీరు బ్యాంకుకు చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించలేదు. అందుకని, ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజుల తర్వాత ఆన్‌లైన్ మోడ్ ద్వారా పబ్లిక్ ఇ-వేలం నిర్వహించడం ద్వారా దిగువ పేర్కొన్న ఆస్తిని విక్రయించాల్సిన అవసరం ఏర్పడింది. ఇ-వేలం తేదీ మరియు సమయంతో పాటు ఆస్తి యొక్క రిజర్వ్ ధర మరియు సర్వీస్ ప్రొవైడర్ యొక్క వివరాలు, ఇ-వేలం నిర్వహించబడేవి, మీకు విడిగా తెలియజేయబడతాయి.

కాబట్టి, మీరు బ్యాంక్‌కి చెల్లించాల్సిన మొత్తంతో పాటు తదుపరి వడ్డీలు, ఖర్చులు, ఛార్జీలు మరియు సేల్ నోటీసును ప్రచురించే తేదీకి ముందు బ్యాంక్ చెల్లించిన ఖర్చులను చెల్లిస్తే, ఆస్తి అమ్మకంపై తదుపరి చర్య తీసుకోబడదు మరియు చట్టంలోని సెక్షన్.13(8)లో మీరు మీ ఆస్తిని రీడీమ్ చేసుకోవచ్చు.

తేది : **03-01-2025**
ప్రదేశం : **నున్న**

సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

మహారాజశ్రీ గుంటూరు 4వ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
ఐ.ఎ.నెం.1/2024 ఇన్ ఓ.యస్.నెం.126/2019

బిట్వీన్:
మైనేని శివ నాగేశ్వరరావు...పిటీషన్ రు/ప్రతివాది
మరియు
అచ్యుత నీలిమ .....రెస్పాండెంటు/వాది
టు,
అచ్యుత నీలిమ,భర్త.శ్రీనివాస రావు,నివాస డోర్ నెం.7-3-10, రాఘవరెడ్డి వీధి, విజయవాడ సిటీ, కృష్ణా జిల్లా.

పై కోర్టులో పై నెంబరు దావా డిక్రీ అయిన దరిమిలా సదరు డిక్రీని రద్దు పరిపించమని ఐ.ఎ.నెం. 2/2024 పిటీషను దాఖలు చేయుటలో జరిగిన 776 రోజుల ఆలస్యంను క్షమించమని కోరుతూ ఐ.ఎ.నెం. 1/2024 పిటీషను దాఖలు చేసి రెస్పాండెంటు/వాదికి కోర్టు ద్వారా రెండు పర్యాయములు నోటీసులు పంపించినను వాయిదాలు తెలిసి నోటీసులు తీసుకొనందున శ్రీ కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది.03-02-2025కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని, మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

మట్టుపల్లి వెంకట సుబ్బారావు,
పిటీషనరు/ప్రతివాది తరపు అడ్వకేట్,
అరండల్ పేట 9వలైను, గుంటూరు.

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 3
బుధవారం 22 జనవరి 2025

పక్కా ప్రణాళికతో రీసర్వే : కలెక్టర్

అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బాలాజీ

ప్రజాశక్తి - గుడివాడ : ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పక్కా ప్రణాళికతో రీ సర్వే చేయాలని జిల్లా కలెక్టర్ డి.కె బాలాజీ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కొండపల్లి తాతిరెడ్డి మహిళా కళాశాల ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ బాలాజీ, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి గుడివాడ డివిజన్ పరిధిలోని తహసిల్దార్లు, వీఆర్వోలు, సర్వేయర్లకు శిక్షణా కార్యక్ర మాన్ని నిర్వహించి రీ సర్వే ప్రక్రియపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగా హన కల్పించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తహసీల్దార్లు, వీఆర్వోలు, గ్రామ, మండల సర్వేయర్లు రీ సర్వే ప్రక్రియలో కీలక పాత్ర పోషిస్తారని, సమన్వయం చేసుకుంటూ పకడ్బందీగా రీ సర్వే చేయాలన్నారు. సమస్యలు గల భూముల విషయంలో జాగ్రత్త వహిం చాలని, అనుభవదారులు హక్కుదారులు, ప్రైవేటు ప్రభుత్వ భూములు, భూ సేకరణ భూములు గుర్తించి నమోదు చేయడంలో క్షుణ్ణంగా పరిశీలించా లాన్నారు. రికార్డుల ప్రకారం సక్రమంగా ఉంటూ భూ యజమానులు లేదా రైతులకు సంబంధించిన భూ విస్తీర్ణం, భూ సరిహద్దులు వంటి వివాదాలు పరిష్కరించే క్రమంలో ఇరువురికి సమ్మతంగా ఉంటే సాధ్యమైనంత వరకు క్షేత్రస్థాయిలోనే పరిష్కరించాలని సూచించారు. రీ సర్వే సమయంలో భూమికి సంబంధించిన వ్యక్తులు స్వగ్రామంలో కాకుండా ఇతర ప్రాంతాలలో ఉంటున్నట్లయితే వారికి తప్పనిసరిగా సమాచారం అందించి పిలిపించాలని, ఇతర దేశాలలో నివసిస్తున్న వారి విషయంలో వారు సూచించిన వ్యక్తుల సమక్షంలో రీ సర్వే చేయాలన్నారు. భూమి నిజనిర్ధారణ (గ్రౌండ్ ట్రూతింగ్), భూమి ధ్రువీకరణ (గ్రౌండ్ వాలిడేషన్) ప్రక్రియలు సక్రమంగా జరిగితే రీ సర్వేలో నాణ్యమైన ఫలితాలు పొందవచ్చని, ఆ దిశగా అధికారులు కృషి చేయాలన్నారు. ఈ నేపథ్యంలో రీ సర్వేకు సంబంధించిన హ్యాండ్ బుక్‌ను సమగ్రంగా చదివి అవగాహన ఏర్పరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె చంద్రశేఖర్‌రావు, కె.ఆర్.ఆర్ సీ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, గుడివాడ ఆర్డీవో జి.బాలసుబ్రమణ్యం, తహసీల్దార్లు, వీఆర్వోలు, గ్రామ, మండల సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

అవనిగడ్డ డిఎస్‌పిగా విద్యాశ్రీ బాధ్యతల స్వీకారం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ నూతన డిఎస్పీగా తాళ్లూరి విద్యా శ్రీ సోమవారం బాధ్యతలు చేపట్టారు. తణుకుకు చెందిన విద్యాశ్రీ బీటెక్ చదివి గ్రూప్ వన్‌లో ఉత్తీర్ణురాలై బాపట్లలో శిక్షణ పొంది మొట్టమొదటి ఉద్యోగ బాధ్యత అవనిగడ్డ పోలీస్ సబ్ డివిజన్లో చేపట్టారు. ఇక్కడ డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్న పి మురళీధర్ విజయవాడకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సబ్ డివిజన్ పరిధిలోని సీఐలు ఎస్సైలు పోలీస్ సిబ్బంది పుష్ప గుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. శాంతిభద్రతల పరిరక్షణ కర్తవ్యంగా విధులు నిర్వహిస్తానని విద్యాశ్రీ తెలిపారు.

ఉద్యోగావకాశాలు కల్పించాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ : మోపిదేవిలో గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఖాళీగా ఉన్న కాంట్రాక్టు ఉద్యోగాలను భర్తీ చేస్తున్న క్రమంలో స్థానికంగా మోపిదేవి ప్రాంతంలో ఉన్న నిరుద్యోగులైన యువతకు సముచిత స్థానం కల్పించాలని వైసిపి యువనేత బడే గౌతం ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాదును కోరారు. సోమవారం ఆయన తన కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో బుద్ధప్రసాద్ యువతను వెంట తిప్పుకొని అధికారం చేపట్టిన తర్వాత అవకాశాలు కల్పిస్తామని ఆశ చూపి ఇప్పుడు ఎక్కడెక్కడి వారికో దేవస్థాన పోస్టులు ఇవ్వడం బావ్యంకాదన్నారు.

రైతుల డిమాండ్లు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : పంజాబ్ రైతు నేత జగ్జీత్ సింగ్ దల్లేవాల్ ఆరోగ్యాన్ని కాపాడాలని, రైతుల డిమాండ్లపై రైతు సంఘాల నాయకులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం, కౌలు రైతుల సంఘం నాయకులు మంగళవారం మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు బాలశౌరి కార్యాలయంలో సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నౌరీ సరిహద్దులో జగ్జీత్ సింగ్ దలేవాల్ చేపట్టిన నిరాహార దీక్ష 54 రోజులు దాటిందని, ఆయన ఆరోగ్యం క్షీణించి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సందర్భంలో తక్షణమే ప్రభుత్వం రైతు సంఘాల నాయకులతో చర్చలు జరిపి, అన్ని పంటలకు కనీస మద్దతు ధర చెల్లించాలని, రుణమాఫీ సహా, దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న డిమాండ్లపై ప్రభుత్వం చర్చలు జరపాలని కోరారు. నూతన మార్కెట్ విధానాలను వెంటనే రద్దు చేయాలని దీనిపై రైతు సంఘాల నాయకులతో చర్చలు జరపాలని కోరారు. లేనిపక్షంలో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతాంగం ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తారని హెచ్చరించారు. అనంతరం కార్యాలయ సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ శ్రీహరి, ఏపీ కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు, జిల్లా కమిటీ సభ్యులు డి ఉమా సాయిరాం పాల్గొన్నారు.

వినతిపత్రం అందిస్తున్న రైతు సంఘం నాయకులు

సిసి రోడ్లకు శంకుస్థాపన

ప్రజాశక్తి-ఉంగుటూరు : రోడ్ల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. మండలంలోని ఆత్కూరు గ్రామంలో మంగళవారం 76 లక్షల రూపాయ నిధులతో రెండు సిసి రోడ్ల నిర్మాణానికి వెంకట్రావు శంకుస్థాపన చేశారు. మండల పరిషత్ అధ్యక్షురాలు వడ్లమూడి సరోజినీ, గ్రామపంచాయతీ సర్పంచ్ భూతపాటి ఎస్తేరమ్మ, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు ఆరుమళ్ళ వెంకటకృష్ణా రెడ్డి పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌కు సిసి కెమెరాల అందజేత

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక నెహ్రూ పశువుల సంత, గ్రామాభివద్ధి సంఘం వారి సౌజన్యంతో గుడ్లవల్లేరు పోలీస్ స్టేషన్‌కు 8 సీసీ కెమెరాలను మంగళవారం అందజేశారు. గుడ్లవల్లేరులో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం గుడ్లవల్లేరు ఎస్సై ఎన్‌వివి సత్యనారాయణ కు అధునాతన సీసీ కెమెరాలను కమిటీ సభ్యులు అందజేశారు. ఈడుపు గంటి ఉమామహేశ్వరరావు, వల్లభనేని వెంకటసుబ్బారావు, పోలవరపు వెంకటరావు పాల్గొన్నారు.

ఇస్రోను సందర్శించిన కేంద్రీయ విద్యార్థులు

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చేపట్టిన ప్రతిష్ఠాత్మక స్పేస్ డాకింగ్ ప్రక్రియ విజయవంతం కావడంతో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం ఏర్పాటు త్వరలోనే ఉంటుందని భౌతిక శాస్త్ర అధ్యాపకుడు బి. కృష్ణారెడ్డి పేర్కొన్నారు. పిఎమ్ శ్రీ కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ మహమ్మద్ ఆసిఫ్ హుస్సేన్ ఆధ్వర్యంలో విద్యార్థులు ఇటీవల భారత అంతరిక్ష కేంద్రాన్ని సందర్శించిన సందర్భంగా మంగళ వారం వారితో ఇస్రోలో జరుగుతున్న కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంత సమయం తేడాతో ఒకే లాంచింగ్ వాహనం ద్వారా నిర్ణీత కక్ష్యలోకి ప్రవేశపెట్టిన 2 ఉపగ్రహాలూ సక్సెస్‌ఫుల్‌గా అనుసంధానమయ్యాయన్నారు. దీంతో భారతదేశం భవిష్యత్తులో ఒక దాని తర్వాత మరొకటిగా మాడ్యూళ్లను పంపి భారీ నిర్మాణాలను చేపట్టడానికి మార్గం సుగమమైందన్నారు. పస్తుతం రోదసిలో ఉన్న అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం తరహాలోనే 2035 నాటికి సొంతంగా అంతరిక్ష కేంద్రం (భారతీయ అంతరిక్ష స్టేషన్-బీఏఎస్) నిర్మించాలన్న ఇస్రో లక్ష్యానికి ఈ విజయం ఎంతగానో కీలకం అన్నారు.

అద్భుతంగా ఉంది : జె. భరత్ చైతన్య ,9వ తరగతి

ఇస్రో పర్యటనకు తమ తరగతి వారిని తీసుకుని వెళ్లారని భౌతిక శాస్త్ర విభాగంలో అద్భుతాలను తిలకించాం. ఎంతో ఘన చరిత్ర గల ఇస్రో మ్యూజియంలో రాకెట్లను ఎలా తయారు చేస్తారు, వాటిని ఎలా ప్రయోగిస్తారు తెలుసుకున్నాం.

ప్రత్యక్ష జ్ఞానాన్ని సంపాదించాం : జి స్వాతి 11వ తరగతి

భారత అంతరిక్ష పరిశోధన కేంద్రంను సందర్శించడం వల్ల శాస్త్రవేత్తలు రాకెట్ ప్రయోగానికి పడే కష్టాన్ని తెలుసుకున్నాం. ప్రత్యక్ష జ్ఞానాన్ని సంపాదించామని దీనివలన అంతరిక్ష పరిశోధనలపై ఆసక్తి పెరిగింది. . మన దేశం అంతరిక్ష ప్రయోగాల్లో రానున్న కాలంలో ఎంతో ఉన్నతిని గడిస్తుంది.

మృతిచెందిన నాగరాజు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి గుడ్లవల్లేరు : ఆగి ఉన్న గడ్డి లారీని ఆర్టీసీ బస్సు ఢీకొన్న సంఘటనలో ఒక వ్యక్తి మృతి చెందాడు. మండలంలోని వడ్లమన్నాడు గ్రామం శివారు మంగళవారం రోడ్డు పక్కన గడ్డి లారీ లోడ్ చేస్తూ ఉండగా మచిలీపట్నం నుండి ఏలూరు వైపు వెళ్ళు ఆర్‌టిసి బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో వడ్లమన్నాడు గ్రామానికి చెందిన పాలేటి నాగరాజు (36) తలకు బలమైన గాయం కాగా అక్కడికక్కడే మృతిచెందాడు. గుడ్లవల్లేరు ఎస్‌ఐ ఎన్ వి వి సత్యనారాయణ కేసు నమోదు చేసి డ్రైవర్ని అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బుద్ధవరం బిల్ కలెక్టర్ మృతి

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం బుద్ధవరం పంచాయతీ కార్యాలయంలో బిల్ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న యోగానంద్ మంగళవారం విజయవాడ ఆయుష్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈయన గతంలో గన్నవరం పంచాయతీ కార్యాలయంలో కూడా బిల్ కలెక్టర్ గా విధులు నిర్వహించారు.

సైబర్ నేరాలపై అవగాహన

ప్రజాశక్తి-బంటుమిల్లి : సీసీ కెమెరాలు వాటి ఆవశ్యతకత, సైబర్ నేరాలు, రోడ్ సేఫ్టీ, ఉమెన్స్ సేఫ్టీ గురించి బంటుమిల్లి ఎస్సై గణేష్ అవగాహన సదస్సును బంటుమిల్లి లోని రామాల యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ కమిటీ లు, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్స్, వ్యాపారస్తులు మెకానిక్‌లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సామాజిక పింఛన్ల తనిఖీ

ప్రజాశక్తి-మోపిదేవి : ప్రభుత్వం నెలల ఇస్తున్న పెన్షన్లను లబ్ధిదారులు అర్హులు కాదో తేల్చేందుకు తనిఖీలు ప్రక్రియ మొదలుపెట్టారు. మంగళవారం మండల పరిధిలోని ఉత్తర చిరువోలు లంక గ్రామంలో వైద్య బందం 15 మంది లబ్ధిదారులను తనిఖీ చేశారు. పెన్షన్ తీసుకునేవారు ప్రతి ఇంటికి వెళ్లి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. స్థానికంగా అన్నీ తెలిసిన ఆశ వర్కర్లను వెంటబెట్టుకుని పీజీ వైద్య విద్యార్థుల బందం పెన్షన్ లబ్ధిదారులను తనిఖీ చేశారు. మరోపక్క గ్రామాల్లో ప్రభుత్వం పెన్షన్లు తనిఖీ చేయడంపై ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ఎక్కడ తన పెన్షన్లు ఆగిపోతాయని కొంతమంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

బిఎల్‌ఒలకు గౌరవ వేతనం విడుదల

ప్రజాశక్తి ఉయ్యూరు : జిల్లాలో 1,763 మంది బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్వోలు) కు గౌరవ వేతన బకాయిలు చెల్లింపుకు రూ. 1,84,57,500 మంజూరు చేస్తూ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఉత్తర్వులు జారీచేశారు. జిల్లాలో గన్నవరం, గుడివాడ, పెడన, మచిలీపట్నం, అవనిగడ్డ, పామర్రు, పెనమలూరు అసెంబ్లీ నియోజకవర్గాల హెడ్ క్వార్టర్లలో సహాయ ఎన్నికల అధికారులైన తహసీల్దార్లకు ఈనిధులు మంజూరుచేస్తూ బీఎల్వోలకు వెంటనే చెల్లించాలని కలెక్టర్ ఉత్తర్వులు జారీచేశారు. గత మూడు సంవత్సరాలుగా బీఎల్వోలకు గౌరవ వేతనం మంజూరుకాని విషయమై గత సంవత్సరం అక్టోబరులో రాష్ట్రలోకాయుక్తాకు సామజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్ ఫిర్యాదు చేశారు. ఉపలోకాయుక్త ఆదేశాలమేర రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదలచేసినట్లు శ్రీనివాసగౌడ్ మంగళవారం ఓప్రకటనలో తెలిపారు.

మద్యం సీసాలు స్వాధీనం

ప్రజాశక్తి-కంచికచర్ల: అక్రమ మద్యం అమ్మకాలు జరిపితే సహించేది లేదని ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అఫ్రున్నీసా బేగం హెచ్చరించారు. మంగళవారం కంచికచర్ల గొట్టుముక్కల రోడ్డులో అనధికారికంగా మద్యం అమ్మకాలు జరుపుతున్న గూగులోత్ గంగ అనే మహిళ నుండి ఏడు మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని ఆమెపై ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అనధికారికంగా మద్యం విక్రయాలు జరిపేవారిపై కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ సీఐ హెచ్చరించారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి-గంపలగూడెం: పెనుగొలను, ఊటుకూరు సబ్ స్టేషన్ల పరిధిలో ఉన్న అన్ని గ్రామాలకు బుధవారం విద్యుత్ అంతరాయం కలుగుతుందని ఆ శాఖ ఏఈ కొమ్మువాసు తెలిపారు. కొత్త లైన్ల నిర్మాణ నేపథ్యంలో సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు ఈ అంతరాయం ఉంటుందన్నారు. రాజవరం, పెనుగొలను, ఊటుకూరు, నెమలి, ఉమ్మడి దేవరపల్లి, చింతల నర్వ, మేడూరు, చెన్నవరం, ఆర్లపాడు, దుందిరాలపాడు, సిహెచ్ పాలెం, తదితర గ్రామాల్లో ఉంటుందన్నారు. వినియోగదారులు విద్యుత్తు సిబ్బందికి సహకరించాలని కోరారు.

సినిమా చూస్తూ వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి-గంపలగూడెం: స్థానిక రామ్మోహన్ థియేటర్లో మంగళవారం సాయంత్రం సినిమా చూస్తూ, ఒక్కసారిగా గుండె ఆగినట్లు స్థానికులు చెప్పారు. మండలంలోని అమ్మిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన రాచబట్టి (బుల్లి) వెంకటేశ్వర్లు సినిమా చూస్తుండగా ఒక్కసారిగా కుప్పకూలడంతో తోటి వ్యక్తులు గమనించి, స్థానికంగా ఆసుపత్రికి బైక్పై తరలించారు. అప్పటికే మతి చెందినట్లు వైద్యుడు చెప్పినట్లు వివరించారు. మతునికి భార్య కుమార్తె. కాగా, థియేటర్లో డిటిఎస్ సౌండ్స్ ను అధికంగా ఉపయోగించడమే ఈ మృతికి కారణంగా పేర్కొంటున్నారు.

కోడిపందేల శిబిరంపై దాడి

ప్రజాశక్తి-మైలవరం: కోడిపందేల శిబిరంపై దాడి చేసి 26 బైకులు ముగ్గురిని మంగళవారం అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. వివరాలు ప్రకారం మైలవరం మండలం వెల్వడం గ్రామం ఊరు చివర ఫారెస్ట్ ఏరియాలో కోడిపందాలు నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు దాడి చేయగా ఈ దాడిలో 26 మోటార్ సైకిల్, ముగ్గురు వ్యక్తుల నుండి రూ.6,200ను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ దాడిలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

దుకాణాల్లో సిసి కెమెరాలు తప్పనిసరి

ప్రజాశక్తి-తిరువూరు: అన్ని దుకాణాల్లో సీసీ కెమెరాలు విధిగా ఏర్పా టు చేయాలని సహాయ పోలీస్ కమిషనర్ ప్రసాదరావు కోరారు. తిరువూరు ఆర్యవైశ్య కళ్యాణ మంటపంలో మంగళవారం దుకాణ దారులకు సమావేశం నిర్వహించారు. నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో అవసర మని, వీటిని దుకాణదారులు ఏర్పాటు చేసుకో వాలని కోరారు. ఎస్ఐ సత్యనారాయణ, తిరు వూరు చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కొత్తూ రు గంగాధర్, ఆర్యవైశ్య సమాజం అధ్యక్షుడు గుడిమెట్ల మురళీ తదితరులు పాల్గొన్నారు.

నెమలి దేవస్థానంలో జెడి

ప్రజాశక్తి-గంపలగూడెం: జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన నెమలి శ్రీ వేణుగోపాల స్వామివారిని ఎన్టీఆర్ జిల్లా పశుసంవర్థక శాఖ (జెడి) జాయింట్ డైరెక్టర్ ఎం హనుమంతరావు దర్శించుకున్నారు. మంగళవారం నాడు ఓ ప్రభుత్వ కార్యక్రమానికి వచ్చిన ఆయన ఆలయానికి వచ్చారు. మొదటగా శ్రీ స్వామివారి పూజల అనంతరం, ఆలయ ప్రాంగణంలో ఉన్న గో షెడ్డను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బందికి గోవులు పట్ల వహించాల్సిన శ్రద్ధ వైద్యం తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

అలరించిన కూచిపూడి నృత్యం

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు పాత శివాలయంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న శ్రీ త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాల్లో భాగంగా కళా వేదికపై సోమవారం రాత్రి శ్రీసాయి వర్షిత వర్మ ప్రదర్శించిన కూచిపూ డి నత్యం భళా అన్పించింది. ఆమె అందెల సవ్వడి రసజ్ఞులను ఆనంద డోలికల్లో ముంచె త్తింది. భారతీయ సంస్కృతి, సాంప్రదాయ న త్యాలకు ఆదరణ కరువవుతున్న నేపథ్యంలో కళా రంగం పై శ్రీసాయి వర్షిత వర్మ పునర్జన్మ ఇచ్చినట్లయితే. కూచి పూడి నత్యంలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఎన్నో పురస్కారాలు అందు కున్న విజయవాడ కోనేరు లక్ష్మయ్య యూని వర్శిటీలో బి.టెక్ మొదటి సంవత్సరం చదువు తుంది. తిరువూరు ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగి వేగే శ్న రాజు ముద్దుల మనుమరాలు అయిన వర్షి త వర్మ కూచి పూడి నత్యంలో డాక్టరేట్ సాధిం చాలనే లక్ష్యంతో ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రముఖ కూచి పూడి నాట్యా చార్యు లు ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్, యువ పురస్కార గ్రహీత డాక్టర్ చింతా రవి బాలకష్ణ శిష్యరికం లో నాట్య విద్యను అభ్యసించి దేశ వ్యాప్తంగా 500 పైగా నత్య ప్రదర్శనలు ఇచ్చి కూచిపూడి నాట్యంలో నాట్య సిరి, నాట్య కిరణ్, నాట్య వల్లి క, నాట్య కళా పద్మం, నత్య ప్రియ వంటి ఎన్నో అవార్డులను సాధించిందని చెప్పారు.

పొగమంచుతో వాహనదారులకు ఇక్కట్లు

ప్రజాశక్తి-కంచికచర్ల: కంచికచర్ల మండలంలో మంగళవారం ఉదయం దట్టమైన పొగ మంచు కప్పేసింది. ఉదయం 9 గంటల వరకు కంచికచర్ల పరిసర గ్రామాలను మంచు పూర్తిగా దట్టంగా అలుముకుంది. గత రెండు, మూడు రోజులుగా వాతావరణంలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. ఉదయం 9 గంటల సమయం దాటుతున్నా ప్రధాన రహదారిపై మంచు కురుస్తున్న నేపథ్యంలో ఎదురుగా వాహనాలు కనిపించక, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎదురెదురుగా వాహనాలు ఢీకొనే ప్రమాదం ఉందని, ఇటు వాహనదారులు అటు ప్రజలు మంచు తీవ్రతతో జాగ్రత్తగా ఉండాలని పలువురు సూచిస్తున్నారు. చలి తీవ్రత వల్ల చిన్నారులు వద్దులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వేకువ జామునే పొలం పనులకు వెళ్లే కార్మికులు, వ్యవసాయదారులు, ఉదయాన్నే చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వారు, పాఠశాలకు కళాశాలకు వెళ్లే విద్యార్థులు చలి తీవ్రతకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. జనవరి నెలలో చలి తీవ్రత పెరిగిందని స్థానికులు వాపోతున్నారు.

కంచికచర్లలో దట్టంగా కమ్ముకున్న పొగమంచు

పేద కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-తిరువూరు

తిరువూరు మండలంలోని గానుగపాడులో ఇటీవల మతిచెందిన శ్రీకష్ణుడి దేవాలయ అర్చకులు కొడమసింహం సువర్ణ ప్రసాదాచా ర్యులు కుటుంబానికి ఏపీ ప్రైవేట్ అర్చక పురోహిత సంక్షేమ సంఘం ద్వారా మంగళవారం ఆర్థికసాయం అందజేశారు. ప్రసాదా చార్యులు భార్య కల్యాణికి తాము దాతల సహకారంతో సేకరించిన రూ.28,600 నగదు, 25 కిలోల ఏడు బస్తాల బియ్యం, దుస్తులను అందజేసినట్లు అర్చక పురోహిత సంక్షేమ సంఘ ఉపాధ్యక్షుడు ఈశ్వరప్రగడ విజయకుమార్ రాజు తెలిపారు. ఈకార్యక్రమంలో సంఘ సభ్యులు రాము, జక్కే పల్లి ప్రసాద్, కుమార్, శ్రీనివాసశర్మ, సురేష్ శర్మ, జానకిరామయ్య, రామకష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ తప్పనిసరి

ప్రజాశక్తి-తిరువూరు: హెల్మెట్ తప్పనిసరిగా ధరించి, ట్రాఫిక్ నిబంధ నలను పాటిస్తూ వాహనాలను నడుపుతామని విద్యార్థుల, వాహన చోదకుల చేత సీఐ కె.గిరిబాబు, ఎస్ఐ సత్యనారాయణ ప్రతిజ్ఞ చేయించారు. విజయవాడ సీపీ ఆదేశాల మేరకు తిరువూరులో హెల్మెట్ అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. శిరస్త్రాణం ఉంటేనే వాహన దారులు సురక్షితంగా ఉంటారని, ద్విచక్రవా హనం నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సిఐ విజ్ఞప్తి చేశారు. హెల్మెట్ రక్షణ కవచం లాంటిదని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా ఈ నిబంధన పాటించాలన్నారు. లేనిపక్షంలో ఎంవిఐ యాక్టు ప్రకారం కఠిన చర్యలు తప్పవన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, సెల్ ఫోన్ డ్రైవ్, పరిమితికి మించి ప్రయాణికులు వాహనాల్లో వెళ్లడం చట్టరీ త్యా నేరమని, వాటిని నియంత్రించగలిగితే రోడ్డు ప్రమాదాలు జరగవని సీఐ పేర్కొన్నారు.

పరిటాలలో పంటలు పరిశీలన

ప్రజాశక్తి-కంచికచర్ల: తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించటమే ధ్యేయంగా రైతులను ముందుకు నడిపించడమే పొలం పిలుస్తోంది కార్యక్రమం ప్రధాన లక్ష్యం అని మండల వ్యవసాయ అధికారి కే. విజయకుమార్ తెలిపారు. కంచికచర్ల మండలంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం పరిటాల గ్రామంలో మంగళవారం నిర్వహించినట్లు కంచికచర్ల వ్యవసాయ అధికారి కె. విజయకుమార్ తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు, పశు వైద్య అధికారులు తమ శాఖల పథకాల గురించి వివరించడం జరిగింది. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం సంపాదించటానికి మెలుకువలు తెలియపరచారు. సరియైన మెళకువలు పాటించడం ద్వారా వ్యవసాయం లాభసాటిగా ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా వనరుల కేంద్రం నుండి అసిస్టెంట్ డైరెక్టర్ అఫ్ అగ్రికల్చర్ మనిషా, మండల వ్యవసాయ అధికారి కె. విజయ్ కుమార్, గ్రామీణ వ్యవసాయ సహాయకులు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

23 నుంచి విద్యార్థులకు పోటీలు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

15వ ఓటర్ల దినోత్సవం సందర్భంగా, జిల్లాకు చెందిన కళాశాలల విద్యార్థిని విద్యార్థులకు జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా పలు పోటీలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఈ నెల 23వ తేది గురువారం ఉదయం 11 గంటలకు విజయవాడలోని ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, వకత్వ మరియు క్విజ్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. పోటీలలో పాల్గొనేందుకు ఆసక్తి కలిగిన విద్యార్థిని విద్యార్థులు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.పోటీలలో ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు జాతీయ ఓటరు దినోత్సవంలో బహుమతులు అందజేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఇతర వివరాలకు జిల్లా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. కొల్లి రమేష్ ను స్వయంగా లేదా 9487916504 నందు సంప్రదించాలని డా.జి. లక్ష్మీశ తెలిపారు.

సామ్‌సంగ్ యాప్‌లో ఆరోగ్య వివరాలు

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ

అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్‌సంగ్ వినియోగదారులు తమ ఆరోగ్యాన్ని మరింత సమగ్రంగా నిర్వహించడంలో సహాయపడటానికి సామ్ సంగ్ హెల్త్ యాప్ ప్రారంభించినట్లు సంస్థ ప్రతినిధి ఎం.నిరంజన్ తెలిపారు . నగరంలోని శామ్సంగ్ షోరూం నందు ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఈ యాప్ ద్వారా హెల్త్ రికార్డ్స్ ఫీచర్‌ను జోడించినట్లు తెలిపారు .వినియోగదారులు తమ ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ ను నేరుగా సామ్‌సంగ్ హెల్త్ మొబైల్ యాప్ ద్వారా సష్టించి యాక్సెస్ చేయడానికి హెల్త్ రికార్డ్స్ ఫీచర్ వీలు కల్పిస్తుంది. అని అన్నారు. ఆరోగ్య సంరక్షణ సంస్థలు రూపొందించే తమఆరోగ్య డేటాను వినియోగదారులు ఇప్పుడు సులభంగా నిర్వహించవచ్చు అన్నారు.. ఇది వ్యక్తులు తమ వ్యక్తిగత ఆరోగ్య రికార్డులను నిర్వహించే విధానాన్ని మారుస్తుందని తెలిపారు.

17 నుంచి అంతర్జాతీయ దేవాలయాల సదస్సు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

వచ్చే నెల 17 నుండి చంఅంతర్జాతీయ దేవాలయాల సదస్సు, ఎక్స్పో (ఐటీసీఎక్స్) జరుగుతుందని నిర్వాహకులు రామ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.. తిరుపతి నందు ఫిబ్రవరి 17 నుండి 19 వరకు ఆంధ్రప్రదేశ్‌లోని పరమ పవిత్రమైన ఆలయ నగరమైన తిరుపతిలో ఇది జరగనుంది అని తెలిపారు. టెంపుల్ కనెక్ట్ (ఇండియా) ద్వారా అభివృద్ధి చేయబడిన ఐటీసీఎక్స్, ప్రపంచవ్యాప్తంగా దేవాలయాల సమగ్ర నిర్వహణకు ప్రత్యేకంగా అంకితమైన ప్రపంచంలోని మొట్టమొదటి ప్రతిష్ఠాత్మక వేదికగా నిలుస్తుంది. అని తెలిపారు. ఇది ఆలయ ఆర్థిక వ్యవస్థ యొక్క పరిపాలన, కార్యకలాపాలు, పురోగతిలో శ్రేష్ఠతను సాధికారపరచడం లక్ష్యంగా పెట్టుకుంది.అని తెలిపారు. దేశ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి ప్రముకులు పాల్గొని ఆలయ ఆర్థిక వ్యవస్థ గురించి ప్రసందిస్తారని అన్నారు.

లెనిన్‌కు ఘన నివాళి

బందరులో నివాళులర్పిస్తున్న వై.నరసింహారావు తదితరులు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : దోపిడిదారుల, పెట్టుబడి, రాజ్యాంగం అండతో తిమింగలం లాగా మారిన సామ్రాజ్యవాదాన్ని, మత వ్యవస్థలను ఎదిరించి సోషలిజాన్ని సాధించిన నాయకుడు లెనిన్ అని సిపిఎం జిల్లా కార్యదర్శి వై. నరసింహారావు అన్నారు. లెనిన్ శత వర్ధంతి ముగింపు సందర్భంగా సిపిఎం మచిలీపట్నం నగర కమిటీ ఆధ్వర్యంలో 'పెట్టుబడి- ప్రజాస్వామ్యం' అనే అంశంపై మంగళవారం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహ రావు పాల్గొని మాట్లాడుతూ కార్మికుల చైతన్యాన్ని తక్కువ చేసి మాట్లాడేవారికి, ఆర్థిక పోరాటాలే కీలకమని భావించేవారికి, పరిస్థితుల సాకుతో పనులు వాయిదా వేసేవారికి, చిన్న విజయాలను చూసి గర్విస్టులుగా మారే వారికి, మార్క్సిజానికి వక్రభాష్యాలు చెబుతూ కార్యకర్తల్లో గందరగోళాలు సృష్టించే స్వపక్ష ద్రోహులకు, పార్టీ నిర్మాణ సూత్రాలను ధిక్కరిస్తూ పార్టీ కంటే అతీతులమని భావించే అహంకారులకు లెనిన్ తన ఆచరణ ద్వారా, రచనల ద్వారా చెంప చెళ్లుమనిపించాడన్నారు. కమ్యూనిస్టులు ప్రజల మధ్య ఏమి చేయాలో, ఎలా చేయాలో నేర్పిన గొప్ప మార్గదర్శి లెనిన్ అని కొనియాడారు. ఈ కార్యక్రమానికి కే శర్మ అధ్యక్షత వహించారు. తొలుత లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి బూర. సుబ్రహ్మణ్యం, జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ రాజేష్, పార్టీ కమిటీ సభ్యులు సిహెచ్ జయ రావు, ఎండి యూనస్, కే సుజాత, నాయకులు కె.వి. గోపాలరావు, వివి రమణారావు ,పి నాగయ్య, మహిళా సంఘం నాయకులు కే లక్ష్మి, బి భవాని ,ఎం పద్మావతి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు :** కమ్యూనిస్టులు ఎం చేయాలో ఎలా చేయాలో నేర్పిన గొప్ప మార్గదర్శి లెనిన్ అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టివి లక్ష్మణస్వామి అన్నారు. మంగళవారం ఉంగుటూరులో గల మానికొండ సూర్యావతి శ్రామిక భవనంలో కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి సిపిఎం ఉంగుటూరు మండల కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అసందర్భంగా లక్ష్మణస్వామి మాట్లాడుతూ మత వ్యవస్థలను ఎదిరించి సోషలిజాన్ని సాధించిన ఘనుడు లెనిన్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి అజ్మీరా వెంకటేశ్వరరావు, పిల్లి మహేష్, మాగంటి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** లెనిన్ శత వర్ధంతి సభ గుడివాడ సుందరయ్య భవనంలో మంగళవారం జరిగింది. తొలుత సిపిఎం గుడివాడ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో లెనిన్ చిత్రపటానికి సిఐటియు పట్టణ కార్యదర్శి తమ్మిశెట్టి లక్ష్మణరావు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి, సీనియర్ నాయకులు నీలం మురళీకష్ణారెడ్డి, నాయకులు యలమర్తి కోటేశ్వరరావు, లంక సురేంద్ర, అవిరినేని వెంకటేశ్వరరావు, రేపాని కొండ, వైవి సుబ్బారావు, బి సాంబశివరావు, బోయిన పోతురాజు, కొమ్ము సురేష్ తదితరులు పాల్గొన్నారు.

గుడివాడలో నివాళులర్పిస్తున్న నాయకులు

ఉంగుటూరులో నివాళులర్పిస్తున్న నాయకులు

రేపటి నుంచి గ్రిక్ ఆటల పోటీలు

ప్రజాశక్తి - గుడివాడ : ఈ నెల 23,24 తేదీలలో స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో గ్రిక్ ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు గుడివాడ సబ్‌జోన్ అధ్యక్ష, కార్యదర్శిలు మృత్యుంజయ్, పి.ఏసురత్నంలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 23న జరిగే సీనియర్ బాయ్స్‌కు వయస్సు 1/1/ 2008 తర్వాత పుట్టి ఉండాలని, పదవ తరగతిలోపు చదువుతున్న విద్యార్థులు మాత్రమే అర్హులన్నారు. ఈ నెల 24వ తేదీన అండర్ 14 బాయ్స్ 1/1/2011 తర్వాత పుట్టి ఉండాలన్నారు. ఈ పోటీలకు 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే అర్హులన్నారు. ఈ క్రీడా పోటీలలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థులందరూ పాల్గొనుటకు అర్హులన్నారు.

గ్యాస్ డెలివరీకి అదనపు ఛార్జీలు వసూలు చేస్తే చర్యలు : జెసి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కష్ణా) : దీపం 2 పథకం అమలులో భాగంగా వినియోగ దారులకు డెలివరీ బాయ్స్ ఎల్పీజీ సిలిండర్లు డెలివరీ చేసే సమయంలో అదనపు సొమ్ము వసూలు చేస్తున్నట్లుగా ప్రభుత్వం దష్టికి వచ్చిందని, అట్లు వసూలు చేసిన పక్షంలో సంబంధిత గ్యాస్ డెలివరీ బాయ్స్, పంపిణీదారుల పై చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకుంటానమి జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ హెచ్చరిస్తూ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. దీపం-2 పథకము ద్వారా అర్హులైన ప్రతి వినియోగదారునకు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకంలో అమలులో భాగంగా డెలివరీ బాయ్స్ వినియోగదారుల ఇంటి వద్ద సిలిండర్ లు సరఫరా చేయు సమయములో వినియోగదారుల నుండి నిర్ణీత మొత్తం కంటే అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి కార్యాల యానికి ఫిర్యాదులు అందుతున్నాయని పౌరసరఫరాల కమిషనర్ తెలియజేశా రన్నారు. గ్యాస్ వినియోగదారులు, వారికిచ్చిన రశీదులో ముద్రించి ఉన్న ధర కంటే అదనంగా డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదని, ఆ విధముగా కాకుండా లబ్దిదారుల నుండి గ్యాస్ ఏజన్సీలు అదనంగా డబ్బులు వసూలు చేసినట్లయితే, వినియోగదారుడు సంబంధిత ఆయిల్ మార్కెటింగ్ కంపెనీ సేల్స్ అధికారికి, మండల తహశీల్దార్/ పౌర సరఫరాల ఉప తహశీల్దార్ లేదా జిల్లా పౌర సరఫరాల అధికారి వారికి ఫిర్యాదు చేయాలని, లేదా టోల్ ఫ్రీ నెం.1967 ద్వారా ఇంటిగ్రేటెడ్ కాల్ సెంటర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

తెంపల్లిలో ఎటు చూసినా సమస్యలే...

రోడ్డుపైనే ప్రవహిస్తున్న మురుగు

ప్రజాశక్తి- గన్నవరం : గన్నవరం మండలం తెంపల్లి పంచాయతీలో ఎక్కడ చూసినా సమస్యలే కనిపిస్తు న్నాయి. పేదల పేటలో చెత్తా, చెదారమే కనిపిస్తోంది. అది ప్రజలను ఆందోళనకు గురి చేస్తోంది. మురుగు కాల్వల్లో నీరు పారడం లేదు. దుర్గంధం వెదజల్లడంతో పాటుదోమలు ఉదతి చెందడంతో జనాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పారిశుద్ధం అధ్వాన్నంగా మారిందని ప్రజలు వాపోతున్నారు. మురుగుతో గంగిరెద్దుల కాలనీ, యాదవుల బజార్, బిసి కాలనీలో నివాశితులు బాధలు పడుతున్నారు. డ్రైనేజీలు చెత్తతో నిండిపోయాయని చెప్పారు. మురుగంతా రోడ్డుపైకి వస్తుందని జనాలు చెబుతున్నారు. ఇళ్లలో వాడిన నీరంతా కాల్వలోకి వచ్చి పారకుండా నిలిచిపోతుంది. రోజుల తరబడి నిల్వ ఉండటంతో వీరంతా రంగుమాని దుర్వాసన వస్తుందని చెప్పారు. బల్లిపర్రు దళితవాడ రోడ్డులో ఎక్కడపడితే అక్కడ చెత్త పోస్తున్నారు. రోడ్డు పక్కనే చెత్త పారేస్తున్నారు. డంపింగ్ యార్డు లేదు. దీంతో ఇబ్బందులు పడుతున్నామని అంటున్నారు. ఏదేమైనా పంచాయతీలో అభివద్ధి పనులు జరగడంలేదని, కనీసం పారిశుద్ధమైనా పటిష్టం చేయడం లేదని జనాలు విమర్శిస్తున్నారు. గత పాలనలో అన్ని అవస్థలే అన్నారు. నాలుగు వేల జనాభా ఉన్న పంచాయతీలో పారిశుద్ధంపై తగిన శ్రద్ధ పెట్టకపోవడం పట్ల అందరూ నిరసన వ్యక్తం చేస్తున్నారు. చెత్త, చెదారం లేకుండా చర్యలు తీసుకోవాలని లేకుంటే రోగాలతో ఇ బ్బందు లు పడాల్సి వస్తుందని ప్రజలు ఆందోళన చెందు తున్నారు. రోడ్ల సమస్యతో జనం ఇబ్బందులు పడు తున్నారు. పంచాయితీలో తగినంత నిధులు లేకపో వడంతో అభివద్ధి కొంటుబడిందని పాలకవర్గ సభ్యులు అంటున్నారు.

అధికారులు స్పందించాలి.. రాజు

పంచాయతీలో చెత్త సమస్య అధికారులకు పట్టడం లేదు. చెత్తను పోగేయడం లేదు. పేదల పేటల్లో చెత్త ఎక్కడ వేయాలో తెలియడంలేదు. చెత్త పారేస్తే కాలువలోకి వెళ్తుంది. మురుగు పారడం లేదు. దోమల తో చస్తున్నాం. మా బాధలు అధికారులకు పట్టడం లేదు.

జనాలు అగచాట్లు..శ్రీను

చెత్త సమస్యతో జనాలు ఇబ్బందులు పడుతున్నా ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. మురుగు కాల్వలు శు భ్రం చేయడం లేదు. నిధులులేకపోవడమే కారణమని చెబుతున్నారు. కొత్త ప్రభుత్వం మాటలుతప్ప చే తల్లోకి దిగడం లేదు. దోమలతో రోగాల భారిన పడి జనాలు నానా అగచాట్లు పడుతున్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న యుటిఎఫ్ నాయకులు

12వ పిఆర్‌సి చైర్మన్‌ను నియమించండి

- కలెక్టర్‌కు యుటిఎఫ్ నేతల వినతి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : 12వ పిఆర్‌సి చైర్మన్‌ను తక్షణం నియమించాలని, ఆర్థిక బకాయిలన్నీ చెల్లించాలని, 2003 ఉద్యోగ నియామకం పొందిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు తక్షణం పాత పెన్షన్ వర్తింపజేయాలని కోరుతూ యుటిఎఫ్ ఆధ్వర్యాన మంగళవారం ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశకు వినతిపత్రం సమర్పించారు. యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి ఎస్‌పి.మనోహర్ కుమార్, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాస్ రావు, ఏ.సుందరయ్య, జిల్లా కార్యదర్శి ఎం.లింగారెడ్డి, పి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

సెమిస్టర్ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : కృష్ణా విశ్వవిద్యాలయ పరిధిలో అనుబంధ కళాశాలలకు సంబంధించి యూజీ ఐదవ సెమిస్టర్ ఫలితాలను విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఆర్ శ్రీనివాస రావు ఆదేశాల మేరకు విడుదల చేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి డా.పి.వీర బ్రహ్మాచారి తెలిపారు. 5429 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 3845 మంది ఉత్తీర్ణత సాధించారని, ఉత్తీర్ణత శాతం 70.82 శాతం వచ్చినట్లు ఆయన తెలియజేశారు పునఃమూల్యాంకనం కొరకు దరఖాస్తు చేసుకొనేవారు వచ్చేనెల 3వ తేదీ వరకు వెబ్సైట్ లో సూచించిన రుసుమును చెల్లించి దరఖాస్తు చేసుకొన వచ్చన్నారు. పునః మూల్యాంకన పూర్తి వివరాలను వెబ్సైట్ www.kru.ac.in పొందుపరిచినట్లు డా.పి. వీర బ్రహ్మాచారి తెలిపారు.

రోడ్డు నియమాలపై డ్రైవర్లకు అవగాహన

ప్రజాశక్తి-ఉయ్యూరు : రోడ్డు నియమాలు పాటించి వాహనాలు నడిపేతే ప్రమాదాలకు దూరంగా ఉండవచ్చు ని ఉయ్యూరు సీఐ టి. రామారావు అన్నారు. రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా రవాణా శాఖ ఉయ్యూరు యూనిట్, రోటరీక్లబ్ ఆధ్వర్యంలో స్థానిక రామకష్ణా రిక్రియే షన్ క్లబ్ ఆడిటోరియంలో మంగళవారం వాహనాల డ్రైవర్లకు రహదారి, ట్రాఫిక్ రూ ల్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమంలో సీఐ రామారావు, పమిడిముక్కల సీఐ చిట్టిబాబు, ఉయ్యూరు కమిషనర్ పి వెంకటేశ్వరరావు పాల్గొని రోడ్డు నియమాలు పాటించవలసిన అవసరం, పాటించక పోతే జరిగే అనర్ధాలు సవివరం గా తెలియచేశారు. వాహనాలు నడిపేవారు తీసుకోవలసిన జాగ్రత్తలు రవాణా శాఖ అధికారి సుబ్బారావు తెలియచేశారు. ఈసదర్భంగా రోటరీనేత్ర వైద్యశాల ఆధ్వర్యంలో డ్రైవర్లకు నేత్ర పరీక్షలు చేశారు. రోటరీ క్లబ్ ఆధ్యక్ష కార్యదర్శులు సుబ్రమణ్యం, అమీర్ మీర్జా, అనీస్, ఎంవీఐ ఆయేషా పాల్గొన్నారు.

కలిసి పనిచేసి ప్రగతి సాధిద్దాం : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - గుడివాడ : ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు కలిసి పని చేస్తే ప్రగతి సాధ్యమవుతుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. మంగళవారం స్థానిక ఏలూరు రోడ్డులోని టిడిపి ప్రజా వేదిక కార్యాలయంలో పట్టణంలోని పురపాలక సంఘ అధికారులు, శానిటేషన్ ఉద్యోగులు, సచివాలయాల కార్యదర్శులతో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ప్రతిరోజు తాను పర్యటన చేయడంతో కొన్ని సమస్యలను గుర్తించినట్లు తెలిపారు. మనందరం ప్రజలకు జవాబుదారి తనంతో పనిచేస్తే గుడివాడ ప్రగతి సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎంఇ ప్రసాద్, ఎన్‌టిఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి నాయకులు పెద్దు శ్రీకాంత్, పోలాసి ఉమా పాల్గొన్నారు.

గణేష్‌కు 'యువతేజం' పురస్కారం ప్రదానం

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్ : పత్రికా రంగం తోపాటు సాహిత్యం, సామాజిక సేవా రంగాల్లో కషి చేస్తున్న జర్నలిస్ట్ బోణం గణేష్‌కు యవతేజం జాతీయ ప్రతిభా పురస్కారం లభించింది. శ్రీశ్రీ కళావేదిక, వరల్డ్ రైటర్స్ ఫోరం, వరల్డ్ రైటర్స్ అకాడమీ, తెలుగు నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంయుక్తంగా అందజేస్తున్న తెలుగు కీర్తి పురస్కారాల ప్రదానం మంగళవారం ఘనంగా జరిగింది. కౌత పూర్ణా నంద విలాస్‌లో జరిగిన ఈ వేడుకలో శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్, ఏపీఎస్పీఎఫ్ ఎస్పీ కొండా నరసింహారావు, బోయి భీమన్న సాహిత్య నిధి ట్రస్ట్ చైర్ పర్సన్ బోయి హైమవతి, నన్నయ యూనివర్శిటీ వీసీ తరపట్ల సత్యనారాయణ చేతుల మీదుగా గణేష్ యువతేజం పురస్కారం అందుకున్నారు. సాహిత్యం, పత్రికా రంగంలో గణేష్ చేస్తున్న సేవలకు రాష్ట్ర ప్రభుత్వం తెలుగు భాష సేవారత్న పురస్కా రాన్ని కూడా ఇప్పటికే ప్రదానం చేసింది. పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం సమీపంలోని రామన్నగూడెం గ్రామంలో జన్మించిన గణేష్ వత్తి రీత్యా అనేక జిల్లాల్లో పనిచేసి ప్రస్తుతం విజయవాడలో నివసిస్తున్నారు. పాత్రికేయుడిగా, ప్రకతి పరిరక్షకుడిగా, సమాజ సేవకుడి గానూ గుర్తింపు తెచ్చుకున్నారు. చిన్న వయసు లోనే రాష్ట్ర, జాతీయ స్థాయిలో పురస్కారాలు అందుకుంటున్న గణేష్‌కు పలువురు సాహిత్యాభిమానులు అభినందనలు తెలిపారు.

వీధి దీపాల ఏర్పాటుకు వాహనాలు కొనుగోలు

ప్రజాశక్తి -విజయవాడ: నగర వీధి దీపాలను అమర్చేందు, మరమ్మ తులు చేసేందుకు సులభతరంలో చేసే స్కై లిఫ్ట్ వాహనాన్ని నగర పాలక సంస్థ వారు 15వ ఆర్థిక సంఘం నిధులతో కొనుగోలు చేసిట్లు ఇన్చార్జి కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్కై లిఫ్ట్ వాహనం, హై మాస్ట్ లైట్స్, ప్రధాన రహదారులు జాతీయ రహదారులలో ఉన్న వీధి దీపాలను అమర్చటం లేదా మరమ్మతులు చేయటం లాంటి వాటికోసం ఆధునిక వాహనం ద్వారా చేపట్టడం వల్ల ప్రజలకు మెరుగైన సేవలను అందించగలమని అన్నారు. సుమారు ఒక కోటి 17 లక్షల విలువగల రెండు ఆధునిక స్కై లైట్ వాహనాలను 15వ ఆర్థిక సంఘం నిధులతో కొనుగోలు చేశారని, ఆధునిక వాహనాలతో ప్రజలకు మరింత మెరుగైన సేవలు కల్పించడంలో విజయవాడ నగరపాలక సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.

25న జాతీయ ఓటర్ల దినోత్సవం

- హాజరుకానున్న గవర్నర్

ప్రజాశక్తి - విజయవాడ : రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో ఈనెల 25న తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగే 15వ జాతీయ ఓటర్ల దినోత్సవానికి రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ హాజరుకానున్న దష్ట్యా విస్తృత ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ ఆదేశించారు. ఈకార్యక్రమ నిర్వహణపై మంగళవారం ఆయన... వివిధశాఖల అధికారులతో పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కళాశాలల, యూనివర్సిటీ విద్యార్థినీ విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొని ఓటర్లుగా తమ పేర్లను నమోదు చేసుకొనేలా చర్యలు తీసుకోవాలని ఆర్ఐఓకు సూచించారు. ఈసమావేశంలో డిఆర్ఒ లక్ష్మి నరసింహం, విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, రాష్ట్ర ఎన్నికల అధికారి కార్యాలయ అసిస్టెంట్ సెక్రటరీ ఆంజనేయులు, నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ చంద్రశేఖర్, ఎస్ఓ కొండరెడ్డి, డీఆర్డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, డియంహెచ్ఓ డా.ఎం. సుహాసిని, యువజన సంక్షేమ అధికారి యు. శ్రీనివాసరావు, డీఐపీఆర్వో యు.సురేంద్రనాథ్, ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ ఎ.రవీంద్రరావు, డీఈవో యువీ. సుబ్బారావు, ఆర్ఐఓ సీ.శివ సత్యన్నారాయణ రెడ్డి, తహశీల్దార్లు బి.సుగుణ, ఆర్‌వి. రోహిణీదేవి, సూర్యారావు, వెంకటరామయ్య పాల్గొన్నారు.

23న విద్యార్థులకు పోటీలు

ఓటర్ల దినోత్సవం సందర్భంగా జిల్లాకు చెందిన కళాశాలల విద్యార్థినీ విద్యార్థులకు పలు పోటీలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఈనెల 23వ తేదీ ఉదయం 11 గంటలకు విజయవాడలోని ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలను నిర్వహిస్తామని తెలిపారు. వివరాలకు జిల్లా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ కొల్లి రమేష్‌ను స్వయంగా లేదా 9487916504 సెల్ నెంబరులో సంప్రదించాలని సూచించారు.

అంబేద్కర్ సేన సభ్యులుగా సురేష్‌బాబు

ప్రజాశక్తి-నందిగామ: అంబేద్కర్ సేన ఆల్ ఇండియా కమిటీలో సభ్యునిగా నందిగామ పట్టణానికి చెందిన శిఖా సురేష్ బాబుని ఆంధ్రప్రదేశ్ సోషల్ మీడియా ఇన్చార్జి ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆర్గనైజన్ సెక్రటరీగా అంబేద్కర్ సేన ఆల్ ఇండియా సెక్రెటరీ రెడ్డి మాల శ్రీనివాసరావు నియమించారు. అంబేద్కర్ సేన స్టేట్ సెక్రటరీ శిఖా సురేష్ మాట్లాడుతూ భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత వ్యక్తి, దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత అంబేద్కర్ అని తెలిపారు. ఈ సందర్భంగా పట్టణాల్లో గ్రామాల్లో మహానేత అంబేద్కర్ విగ్రహాలు లేని చోట ప్రభుత్వ సహాయంతో ప్రజలతో మమేకమై ఏర్పాటు చేస్తామని తెలిపారు.

పేదలకు ఇళ్లపై కూటమి ప్రభుత్వం కుట్ర

- జగనన్న కాలనీల సందర్శనలో మల్లాది విష్ణు

ప్రజాశక్తి-విజయవాడ: పేదల ఇళ్లపై కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తూ.. వారికి నిలువ నీడ లేకుండా చేస్తోందని వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఆరోపించారు. నున్న, సూరంపల్లిలోని జగనన్న లేఅవుట్ లను మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులతో మాట్లాడారు. తాగునీరు, వీధి దీపాలు లేక ఇబ్బందులు పడుతున్నట్లు గహ యజమానులు మల్లాది విష్ణు వద్ద వాపోయారు. అనంతరం ఎంఎల్ఎ మీడియాతో మాట్లాడారు. నిరుపేదల సొంతింటి కల సాకారం కోసం గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం కాలనీల పేరుతో ఏకంగా మినీ సిటీలనే నిర్మించిందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయని విధంగా 31.70 లక్షల ఇళ్లపట్టాలు అక్కచెల్లెమ్మల పేరుతో రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చినట్లు చెప్పారు. కానీ ఈ ప్రభుత్వం వచ్చాక ఆ ఇళ్లన్నింటినీ పాడుబెడుతున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. పైగా గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణాలలో 2 సెంట్లు ఇస్తామని కేబినెట్ మీటింగ్ లో ప్రభుత్వ పెద్దలు చెప్పడం హాస్యాస్పదమన్నారు. ఇళ్లు లేని పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తామని మేనిఫెస్టోలో పెట్టి.. ఇప్పటివరకు ఒక్కరికి కూడా సెంటు స్థలం ఇచ్చిన పాపాన పోలేదన్నారు. కనుక తక్షణమే పూర్తయిన ఇళ్లను లబ్ధిదారులకు అందజేయాలని మల్లాది విష్ణు డిమాండ్ చేశారు. ఆయన వెంట నాయకులు అవుతు శ్రీనివాసరెడ్డి, యరగొర్ల శ్రీరాములు, మేడా రమేష్, జగదీష్ ఉన్నారు.

గణతంత్ర వేడుకలకు ఆహ్వానం అభినందనీయం

- ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

ప్రజాశక్తి - విజయవాడ : ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సూర్యఘర్ సౌర విద్యుత్ పథకాన్ని సద్వినియోగం చేసుకుని ఎటువంటి బిల్లు చెల్లింపులు లేకుండా ఉచితంగా విద్యుత్ వినియోగించుకుంటున్న జిల్లాకు చెందిన ఆరుగురు లబ్ధిదారులు ఢిల్లీలో జరిగే 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను వీక్షించేందుకు కేంద్ర నుండి ఆహ్వానం రావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. ఆహ్వానం అందుకున్న లబ్ధిదారులకు కలెక్టర్ లక్ష్మీశ మంగళవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో అభినందనలు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఇంటా సూర్యఘర్ వెలుగులను నింపాలనే ఉద్దేశంతో జిల్లావ్యాప్తంగా రెండు లక్షల సోలార్ విద్యుత్ కనెక్షన్లు అందించేందుకు ప్రారంభించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియ లబ్ధిదారులను ఆకట్టుకుంటోంద న్నారు. రెండు లక్షల రిజిస్ట్రేషన్ల లక్ష్యానికిగాను ఇప్పటి వరకు 59 వేల మందికిపైగా లబ్ధిదారులు వారి పేర్లను నమోదు చేసుకున్నారన్నారు. ఇప్పటివరకు ఆరు వందలకు పైగా కనెక్షన్లు మంజూరు చేసి గ్రౌండింగ్ చేశామన్నారు. ఒక్కో రాష్ట్రం నుండి 10 మంది లబ్ధిదారులకు ఆహ్వానం అందిందని, మన రాష్ట్రం నుండి కూడా 10 మందికి అవకాశం కల్పించగా, అందులో ఆరుగురు ఎన్‌టిఆర్ జిల్లావాసులు గర్వకారణమన్నారు. విజయవాడకు చెందిన మేడ పద్మకష్ణ, గుంటుపల్లికి చెందిన ఎఆర్‌పిఆర్ ప్రసాద్, పోరంకికి చెందిన కోనేరు రవికుమార్, రామవరప్పాడుకు చెందిన వి.బుచ్చయ్య చౌదరి, ప్రసాదంపాడుకు చెందిన ఎం.వెంకటేశ్వరావు, కంచికచర్లకు చెందిన కె.సాయి కష్ణ గణతంత్ర దినోత్సవ వేడుకలను వీక్షించనున్నారని తెలిపారు. వీరిని స్ఫూర్తిగా తీసుకుని సూర్యఘర్ విద్యుత్ కనెక్షన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. రూ.2 లక్షల విలువైన 3 కేడబ్ల్యూ సోలార్ ప్యానెల్‌కు ఓసీ, బీసీ వర్గాలకు చెందిన స్వయం సహాయక బందాల వారు రూ.78 వేల రాయితీతో ఇంటి పైకప్పుపై ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. రూ.20 వేలు లబ్ధిదారు వాటాపోను మిగిలిన మొత్తాన్ని తక్కువ వడ్డీతో బ్యాంకులు రుణంగా మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల వారికి పూర్తి రాయితీతో సౌర విద్యుత్ కనెక్షన్లు పొందే అవకాశం ఉందన్నారు. ప్రధాన మంత్రి సూర్యఘర్ పథకం నోడల్ ఆఫీస్ ఎం.భాస్కరరావు పాల్గొన్నారు.

పోలంపల్లి ఆనకట్టుకు మరమ్మతులు : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-వత్సవాయి: బ్రిటిష్ వారు నిర్మించిన పోలంపల్లి ఆనకట్ట దశాబ్ద కాలంగా ఎటువంటి మరమ్మత్తులకు నోచుకోక రైతులకు సాగునీటి ఇబ్బంది వస్తున్నందు వలన సమస్య పరిష్కారానికి కషి చేస్తున్నట్లు స్థానిక శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య అన్నారు. మండలంలోని పోలంపల్లి ఆనకట్ట మరమతు నిమిత్తం ఇంజనీరింగ్ అధికారులు కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాద్ (చిన్ని) సహకారంతో నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు , ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దష్టికి తీసుకువెళ్లగా తీసుకెళ్లినట్లు చెప్పారు. ప్రాజెక్ట మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయించి రైతులకు ఏ విధమైన నీటి ఎద్దడి లేకుండా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, రైతులు, రైతు నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పైపులైను పనులు పరిశీలన

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ పురపాలకసంఘం పరిధిలో నందిగామ పట్టణంలో డి.వి.ఆర్ కాలనీ పైపు లైను పనులను మంగళవారం మున్సిపల్ కమిషనర్ ఇవి రమణబాబు పరిశీలించారు. 15వ ఆర్థిక సంఘ నిధులతో చేపట్టుచున్న ముక్కపాటి నగర్‌లో జరుగుతున్న పైపులైను మరమ్మతులను, మరమ్మతులకు కేటాయించిన మెటీరీయల్‌ను పరిశీలించారు. మునిసిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె.ఫణి శ్రీనివాసరావు సచివాలయ వార్డు ఎమినిటీస్ సెక్రెటరీస్ పాల్గొన్నారు. పురపాలక సంఘ పరిధిలో రైతు బజారు అన్నా కాంటీన్‌ను తనిఖీ చేశారు. అన్నా కాంటీన్ ఆహార పదార్థాలను తనిఖీ చేశారు.

26న విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: వడ్లమూడి బ్రదర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులలో సజనాత్మకత ను వెలికితీసేందుకు గాను మేథ 2025 పేరుతో విద్యార్థులకు వివిధ అంశాలలో పోటీలను నిర్వహించ నున్నట్లు మేనేజింగ్ ట్రస్టీ వడ్లమూడి రామకష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 26 వ తేదీ ఆదివారం గొల్లపూడి లోని ప్రభుత్వ పాఠశాల నందు విద్యార్థులకు రాష్ట్ర స్థాయిలో క్విజ్.వ్యాస రచన, కథల పోటీలు జరుగుతాయని అన్నారు. క్విజ్ పోటీలలో ప్రథమ స్థానం సాధించినవారికి రు.10000 లు, ద్వితీయ స్థానం సాధించినవారికి రూ.5 వేలు తతీయ స్థానం సాధించినవారికి రూ.3 వేలు నగదు బహుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు. వ్యాస రచన, కథ చెప్పుకుందాం పోటీలలో వరుసగా ప్రథమ, ద్వితీయ తతీయ స్థానాలు సాధించిన వారికి 3 వేలు, 2 వేలు, వెయ్యి నగదు బహుమతి కూడా ఇవ్వనున్నట్లు తెలిపారు. పోటీలలో పాల్గొనే విద్యార్థులు తప్పనిసరిగా పాఠశాల ప్రధానోపాధ్యుల నుండి ధవీకరణ పత్రం తీసుకురా వాలని అన్నారు. అంశం గంట ముందు ప్రకటించనున్నట్లు తెలియచేశారు. పోటీలలో పాల్గొనే విద్యార్థులు ఈ నెల 24 వ తేదీ లోగా తమ పేర్లను నమోదు చేయాలని అన్నారు. వివరాలకు 9490 336 550 ఫోన్ నెంబర్ నేను సంప్రదించాలని కోరారు

ప్రాణం తీసిన వివాహేతర సంబంధం

ప్రజాశక్తి జి.కొండూరు: ప్రేమించిన యువతీతో కలిసి వెళ్లిన యువకుడు ఉరేసుకున్న స్థితిలో మతి చెందిన ఘటన చెవుటూరు శివారులో మంగళవారం జరిగింది. మండలంలోని చెరువు మాధవరం గ్రామానికి చెందిన రామావత్ బాలాజీ (26)కి వివాహమై ఒక కూతురు కుమారుడు ఉన్నారు. కాగా బాలాజీ జి.కొండూరు కు చెందిన ఓ వివాహితను గత కొంతకాలంగా ప్రేమిస్తున్నాడు. ఈ క్రమంలో వీరిద్దరూ మంగళవారం మధ్యాహ్నం సమయంలో చెవుటూరు గ్రామ శివారులోని ఓ ఇంజనీరింగ్ కళాశాలకు సమీపంలోని అటవీ ప్రాంతంలో కలిశారు. ఈ క్రమంలో ప్రేమ వ్యవహారంపై ఇద్దరి మధ్య వివాదం తలెత్తి యువతి అక్కడి నుంచి వెళ్ళిపోయింది. దీనితో తీవ్ర మనస్థాపానికి గురైన బాలాజీ చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మతుడి భార్య దుర్గ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మైలవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ దాడి చంద్రశేఖర్ తెలిపారు.

గుడిమెట్లలో బోయపాటి పర్యటన

ప్రజాశక్తి- నందిగామ: చందర్లపాడు మండలం గుడిమెట్ల గ్రామం వద్ద కష్ణానది పరిసర ప్రాంతాలను దర్శకుడు బోయపాటి శ్రీను పరిశీలించారు. అఖండ-2 సినిమా సన్నివేశాల చిత్రీకరణలో భాగంగా ఈ ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. కృష్ణా నదిలో పడవపై ప్రయాణించి పరిసర ప్రాంతాలను పరిశీలించారు. సినిమా షూటింగ్‌కు ఈ ప్రాంతం అనువుగా ఉందో లేదో పరిశీలించారు.

త్వరలో పులిగడ్డ అక్విడెక్టుకు మరమ్మతులు : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-అవనిగడ్డ : దివిసీమ జీవనాడి పులిగడ్డ అక్విడెక్టుకు రూ కోటి పది లక్షలతో మరమ్మతులు చేయనున్నట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ తెలిపారు. పులిగడ్డ ఆర్ ఎఫ్ ఆర్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన మూడు నూతన గేట్లను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్లడ్ డామేజ్ రిలీఫ్ ఫండ్(ఎఫ్ డి ఆర్) నిధులు రూ 18 లక్షల 80 వేలతో ఎఫ్ ఆర్ సర్ ప్లస్ ఎస్కేప్ ల వద్ద మొత్తం 11 నూతన గేట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్టేట్ డిజాస్టర్ మిటిగేషన్ ఫండ్స్(ఎస్ డి ఎం ఎఫ్) నిధులు రు కోటి పది లక్షలతో పులిగడ్డ ఆక్టివేట్ ను సమగ్ర అభివృద్ధి చేయనున్నట్లు బుద్ధ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డి ఈ ఈ పులిగడ్డ వెంకటేశ్వరరావు, ఏ ఈ పి రవితేజ, కూటమి నాయకులు మండలి శేషు మండలి సుదీర్ తదితరులు పాల్గొన్నారు.

దళితులతో మాట్లాడుతున్న నాయకులు

దళితులపై దాడికి ఖండన

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : దళితులపై అగ్రవర్ణాల దాడులు పరిపాటిగా మారాయని, ఈ దాడులు పథకం ప్రకారమే జరుగుతున్నాయని అనుమానాలు ప్రజల్లో కలుగుతుందని సిపిఐ సీనియర్ నాయకులు మోదుముడి రామారావు అన్నారు. దళిత హక్కుల పోరాట సమితి కృష్ణాజిల్లా కన్వీనర్ లింగం ఫిలిప్ పిలుపు మేరకు పెడన పదవ వార్డు తూర్పు తెలుగు పాలెం గ్రామానికి మంగళవారం విచ్చేసిన జిల్లా సిపిఐ శ్రేణులు దళితవాడను సందర్శించి బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ దళితులపై అగ్రవర్ణాల దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నా యని గత సంవత్సర కాలం నుండి పెడన మండలంలోని నాలుగు గ్రామాల దళితులపై దాడులు జరిగిన ప్రభుత్వం కానీ, పోలీసులు కానీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో రాను రాను దాడులు ఇంకా పెరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. జిల్లా కేంద్రానికి కూత వేట దూరంలో ఉన్న పెడన పట్టణంలో ఇప్పటికే దళితులపై దాడులు జరుగుతున్నా అధికారులు నిద్రావస్థలో ఉన్నారా అని ప్రశ్నించారు. ఇంత జరుగుతున్న స్థానిక శాసనసభ్యులు అగ్రవర్ణాల వారికి కొమ్ముకాసేలా వ్యవహరిస్తున్నారనే అనుమానాలు రేకెత్తిస్తున్నాయని అన్నారు. న్యాయం కోసం వచ్చిన వారిపై పోలీసులు దురుసుగా ప్రవర్తించడం సరికాదని హెచ్చరించారు. దళితులపై జరుగుతున్నా దాడులను ఖండిస్తున్నామని, దాడికి పాల్పడిన వారిపై ఎస్ సి అట్రాసిటీ కేసునమోదు చేసి నాన్ బేయిలబుల్ వారెంట్ జారీ చేయాలని డిమాండ్ చేశారు.

తడి, పొడి చెత్త నిర్వహణ

సక్రమంగా అమలు చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : నగరంలో తడి పొడి చెత్త నిర్వహణ సక్రమంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లోని తన చాంబర్లో జిల్లా కలెక్టర్ మంగళవారం నగర కమిషనర్, పారిశుద్ధ్య నిర్వహణ నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మచిలీపట్నం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు అధికారులు సమిష్టిగా కృషి చేయాలన్నారు. ముఖ్యంగా ప్రతి ఇంటి నుంచి తడి పొడి చెత్తను వేరువేరుగా సేకరించి తరలించాలన్నారు. రహదారుల పక్కన చెత్త వేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, ఈ నేపథ్యంలో తరచుగా చెత్త వేసే ప్రదేశాలు గుర్తించి శుభ్రం చేసి అక్కడ పూల కుండీలు ఏర్పాటు చేయాలన్నారు. నిర్లక్ష్యంగా చెత్త వేసే వారిని గుర్తించేందుకు అవసరమైతే ఆయా ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరంలో ఉన్న ప్రతి దుకాణదారుడు విధిగా వారి షాపు ముందు చెత్తకుండీలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యంగా చెత్తను బయట వేస్తే జరిమానా విధించాలన్నారు. కోనేరు సెంటర్లో బాదంపాలు అమ్మే బండ్ల దగ్గర చెత్త పడవేస్తే కఠినంగా వ్యవహరించాలన్నారు. సేకరించిన పొడి చెత్తను మాత్రమే కొండవీడు జిందాల్ పరిశ్రమకు తరలించాలన్నారు. ఈ క్రమంలో దావులూరు టోల్గేట్ వద్ద చెత్త వాహనాలకు టోల్ వసూలు చేస్తున్నారని కమిషనర్ కలెక్టర్ దష్టికి తీసుకురాగా, ఆయన జాతీయ రహదారుల అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. నగరంలోని ప్రధాన రహదారుల డివైడర్లకు నామమాత్రంగా కాకుండా ఆకర్షణీయమైన డిజైన్లతో రంగులు వేయించాలని సూచించారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ బాపిరాజు, నోడల్ అధికారులు జెడ్పీ డిప్యూటీ సీఈవో ఆనంద్ కుమార్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫణి ధూర్జటి, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి రమేష్, పశుసంవర్ధక శాఖ అధికారి చిన నరసింహులు, మార్కెటింగ్ శాఖ ఏడి నిత్యానంద తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బాలాజీ

గుడివాడలో రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు

ప్రజాశక్తి – గుడివాడ : గుడివాడ నియోజకవర్గంలో ఆర్ ఆండ్ బి రహదారుల అభివద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.7.50 కోట్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలిపారు. మంగళవారం స్థానిక ఏలూరురోడ్డు లోని టిడిపి కార్యాలయ ప్రజావేదికలో గుడివాడ నియోజకవర్గంలో జరుగుతున్న ఆర్ ఆండ్ బి రహదారుల నిర్మాణ పనుల పురోగతిపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా రూ.6.53 కోట్లతో మంజూరైన 15 వర్కుల్లో ఆరు వర్కులు పూర్తయినట్లు అధికారులు ఎమ్మెల్యే రాముకు తెలియచేశారు. మిగిలిన 9 వర్కుల పనులు మందకొడిగా జరుగుతుండటంతో ఎమ్మెల్యే అసంతప్తి వ్యక్తం చేశారు. రహదారుల నిర్మాణాల్లో కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, మిగిలిన వర్కుల పనులు కూడా వేగవంతంగా జరిగేలా అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. ప్రధానంగా ప్రజలకు అవసరమైనవి, రద్దీగా ఉండే రహదారుల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా అధికారులు దష్టి పెట్టాలన్నారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ రానున్న కేంద్ర బడ్జెట్లో రహదారుల అభివద్ధికి సిఆర్ఎఫ్ నిధులు మంజూరయ్యేలా కషి చేస్తానన్నారు. నియోజకవర్గంలో 19 రహదారుల అభివద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఏడున్నర కోట్ల రూపాయలను మంజూరు చేసిందని, ఆ పనులు కూడా త్వరలో ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో ఆర్ ఆండ్ బి శాఖ డిఇఇ కె.శ్రీనివాస్, జెఇఇ హరీష్, తదితర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

మృతుడికి నివాళి

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండలం, నారాయణ నగర్ వైఎస్ఆర్సిపి ముస్లిం మైనార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ హుస్సేన్ గుండెపోటుతో మరణిం చారు. విషయం తెలుసుకున్న వైఎస్ఆర్సిపి అవనిగడ్డ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ శాసన సభ్యులు సింహాద్రి రమేష్ బాబు నారాయణ నగర్ లోసయ్యద్ పార్థివదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు స్థానిక ముస్లిం మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

అందరూ చదువుకోవాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తిలి-పమిడిముక్కల : అందరూ చదువుకోని విద్యావంతులు కావాలని పమిడిముక్కల మండల అభివద్ధి అధికారి డి వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం పమిడిముక్కలలో వయోజన విద్య సదస్సుపై సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పది మందిని చదివించాలని, వయోజనులందరికీ విద్య నేర్పించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్డు ప్రారంభం

ప్రజాశక్తి-పమిడిముక్కల : గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని దానికి నిదర్శనమే గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణమని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. పమిడి ముక్కల మండలంలోని వీరంకిలాకులలో సిసి రోడ్లను మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లా డారు. పంచాయతీలకు నిధులు కేటాయించడం ద్వారా గ్రామాల్లో మౌలిక సదుపాయాలు సమకూర్చుకోవచ్చున్నారు. అర్హులందరికీ కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివద్ధి అధికారి డి వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ ముళ్లపూడి సునీత, నీటి సంఘం అధ్యక్షులు నాదెండ్ల సుబ్రహ్మ, గంటా సురేష్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాజులపాటి శ్రీనివాసరావు, మోటూరు వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు

సిసి రోడ్డు ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ వర్ల కుమార్ రాజా

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

ప్రజాశక్తి-కంకిపాడు : పరిసరాల పరిశుభ్రతను కాపాడటానికి ప్రతిఒక్కరూ పాటుపడాలని కంకిపాడు మండల టిడిపి సీనియర్ నాయకులు యలమంచిలి కిషోర్ బాబు అన్నారు. మంగళవారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ గోసాల వంతెనపై పారిశుధ్య నిర్వహణ కొరవడి, చెత్తా చెదారం పేరుకుపోయి, వంతెనకు ఇరువైపులా రెయిలింగ్ దెబ్బతిని పిచ్చిచెట్లు మొలవడంతపై పంచాయతీ రాజ్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.ఫిర్యాదు అందిన వెంటనే వంతెనపై పేరుకుపోయిన చెత్తా చెదారంతో పాటు, పిచ్చి చెట్లను తొలగించి, రోడ్డు మార్జిన్లలో మేట వేసిన ఇసుక, మట్టిని తొలగించి, వంతెన పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దారన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి -నాగాయలంక : మౌలిక సౌకర్యాల కల్పనకు కషి చేస్తున్నట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. మంగళవారం నాగాయలంక మండలం వక్కపట్లవారిపాలెంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును, సెంట్రల్ ఛానల్ హెడ్ స్లూయిజ్ వద్ద ఫ్లడ్ డామేజ్ రిపేర్ ఫండ్స్ నిధులు రూ.7,95,000లతో నూతనంగా ఏర్పాటు చేసిన తొమ్మిది గేట్లను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేట్ డిజాస్టర్ మిటిగేషన్ ఫండ్స్ రూ.12 లక్షలతో మరో పదకొండు నూతన గేట్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామంలోని జగనన్న హౌసింగ్ కాలనీని సందర్శించారు. హౌసింగ్ కాలనీలో ప్రధాన రహదారి నిర్మాణం జరగక ఇబ్బంది పడుతున్నామని, ఒక్క మెయిన్ రోడ్డు నిర్మాణం చేస్తే ప్రారంభించిన గహాల నిర్మాణం వేగవంతం అయ్యే అవకాశం ఉందని నివాసిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేను కోరారు. ఈ హౌసింగ్ కాలనీలో మెయిన్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంబటి శ్యాంప్రసాద్, డీసీ చైర్మన్ బండ్రెడ్డి నాగ మల్లికార్జునరావు పాల్గొన్నారు.ు

పలుచోట్ల ఉచిత పశు వైద్య శిబిరాలు

ప్రజాశక్తి-గన్నవరం : బాపులపాడు మండలం వీరవల్లి పశు వైద్యశాలలో రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరం మంగళవారం నిర్వహించారు. ఈ శిబిరంలో 30 గేదెలు 10 ఆవులు 100 కోళ్ళు 180 గొర్రెలు మేకలు మొత్తం 320 మూగ జీవాలకు డాక్టర్ దివ్య ఆధ్వర్యంలో వివిధ వ్యాధులకు సంబంధించి మందులు టీకాలు వేసి పురుగుమందులను అందజేశారు. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ పిల్ల అనిత రామారావు ప్రారంభించగా ఈ శిబిరంలో గ్రామ అభివద్ధి కమిటీ అధ్యక్షులు గుండపనేని ఉమా వరప్రసాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కోడేబోయినబాబి పంచాయతీ బోర్డు సభ్యుడు అరవపల్లి వేణుగోపాల్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గూడూరు :** గూడూరు మండలం తుమ్మలపాలెం గ్రామంలో పశువర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పశు వైద్య శిబిరాన్ని గూడూరు మండల డీసీ చైర్మన్ పోతన స్వామి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్ కుమార్ తోట వేణు, ఎన్ ఏ బేగ్, సుంకర మణికంఠ, రసంశెట్టి శివ రావు,గ్రామస్తులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తోట్లవల్లూరు :** మండలంలోని దేవరపల్లి పశువైద్య శాల నందు ఉచిత పశు వైద్య శిబిరం, లేగ దూడల ప్రదర్శన నిర్వహించారు. పశువైద్యాధికారి జె.ప్రకాష్ బాబు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిబిరంలో గేదెలు, గొర్రెలకు నట్టల నివారణ మందు వేశారు. గర్భకోశ చికిత్సలు చేశారు. టీకాలు వేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. రాష్ట్రీయ గోకుల్ మిషన్ వారి సారాధ్యంలో లేగ దూడల అందాల పోటీలను నిర్వహించి, బహుమతులను అందజేశారు. పాడి అభివద్ధిలో రైతులకు సూచనలు సలహాలు అందించారు. ఏడి. ఎం.రామ శేఖర్ బాబు, జడ్పిటిసి జొన్నల రామ్మోహన్ రెడ్డి,వివిధ గ్రామాల పశు వైద్యాధికారులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** పాడి రైతుల సంక్షేమ ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కషి చేస్తుందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ తెలిపారు. మండల పరిధిలోని పులిగడ్డ రైతు సేవ కేంద్రం వద్ద మంగళవారం పశు ఆరోగ్య శిబిరాన్ని బుద్ధ ప్రసాద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా రైతులకు ఉచితంగా మందులు అందజేశారు. పశువుల ఆరోగ్యం కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమాలు వివరించే గోడ పత్రికలను కరపత్రాలను ఆవిష్కరించారు. పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బొండు సాంబశివరావు, గ్రామ సర్పంచ్ దాసరి విజయకుమార్, వైస్ ఎంపీపీ పులిగడ్డ ఇచ్చేశ్వరరావు, ఉపసర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు**ప్రజాశక్తి-ఘంటసాల :** పాడి పరిశ్రమ అభివద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఉచిత పశువైద్య శిబిరాలు నిర్వహిస్తుందని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ఎన్. చిన్న నరసింహులు పేర్కొన్నారు. మంగళవారం ఘంటసాలలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో కష్ణా జిల్లాలోని 25 మండలాల్లో రోజుకు రెండు, లేదా మూడు పశు ఆరోగ్య శిబిరాలు చొప్పున ప్రతీ గ్రామంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 20వ తేదీ నుంచి 31వ తేదీ లోపుగా ఈ పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, ప్రతీ లేగ దూడకు, పెద్ద పశువులకు, గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు వేయటం, గొర్రెలు, మేకలకు సంబంధించి టీకాలు వేస్తారన్నారు.

ఉద్యానవనంగా డంపింగ్ యార్డు : తాతయ్య

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని స్థానిక డంపింగ్ యార్డ్ ను స్వచ్ఛఆంధ్ర ప్రతినిధులతో కలిసి మంగళవారం ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ మాట్లాడుతూ జగ్గయ్యపేట పట్టణంలోని డంపింగ్ యార్డ్ మూలంగా ఇక్కడ పరిసర ప్రాంతాలన్ని చెత్తగా ఉండటంతో పాటు విలియంపేట మరియు పద్మావతి నగర్ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, ఇక్కడి నుంచి ఫిర్యాదులు రావడంతో ఎంపీ కేసినేని చిన్నికి మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తో కలిసి వివరించడం జరిగిందని వెంటనే ఎంపీ చిన్ని చొరవ తీసుకొని స్వచ్ఛ ఆంధ్ర చైర్మన్ పట్టాభి తో మాట్లాడడం జరిగిందని, స్వచ్ఛ మిషన్ లో భాగంగా జగ్గయ్యపేట పట్టణంలోని డంపింగ్ యార్డ్ ను ఉద్యానవనంగా మార్చేందుకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోనే పైలెట్ ప్రాజెక్టుగా జగ్గయ్యపేట ను ఎంచుకోవడం జరిగిందని, అందులో భాగంగా అక్షయ ఇన్వోటేక్ వారి ఆధ్వర్యంలో చెత్త నుంచి సంపద సష్టించేలా, అలాగే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా, దుర్వాసన రాకుండా చర్యలు తీసుకుంటామని, డంపింగ్ యార్డు ను కూడా ప్రజలు సందర్శించేలా ఉద్యానవనంలా శు భ్రపరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, నకిరకంటి వెంకట్, ఇర్రి నరసింహారావు, పేరం సైదేశ్వర రావు, వేదులపూరి సైదా, దువ్వల రామకష్ణ, మల్లెల కొండయ్య, జెట్టి సైదులు, తాళ్ల

బసవయ్య, షేక్ మాబ్ మియా మరియు స్వచ్ఛ ఆంధ్ర ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సేంద్రీయ ఎరువులతో అధిక దిగుబడి

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు మండలంలోని కొమ్మిరెడ్డిపల్లి, ముష్టి కుంట్ల గ్రామాలలో వ్యవసాయ శాఖ అధికారులు మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమా న్ని నిర్వహించారు. వ్యవసాయ జిల్లా ఉపసం చాలకులు

టి.మాధవి లత రైతులకు వరిలో సమగ్ర పోషక యాజమాన్యం, సూక్ష్మ పోషకాలు ప్రాధాన్యం, సూక్ష్మ పోషక లోపాల సవరణ గురించి వివరించారు. సేంద్రీయ ఎరువులను వినియోగిస్తూ, కాంప్లెక్సు ఎరువుల వాడకాన్ని తగ్గించాలని సూచించారు. పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ హనుమంతరావు దూడల పోషణ, నేషనల్ లైవ్ స్టాక్ మిషన్, మినిగోకులం షెడ్ లు గురించి వివరించారు. ప్రత్యేకంగా విద్యార్థులు ఈపొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొని, క్షేత్ర పరిశీలనలో పాల్గొని రైతులతో మాట్లాడి సాగు వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ రమేష్, వ్యవసాయ సహాయ సంచాల కులు జి కెనడి, మండల వ్యవసాయాధికారిణి పి.పద్మ, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ స్వప్న, ఎంపీటీసీ నామా గోపాల్, తెలుగు రైతు అధ్య క్షులు దొడ్డా లక్ష్మణరావు, వ్యవసాయ విస్తరణ అధికారి జి.అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

వడ్డెర సంఘం కార్యదర్శిగా శివ

ప్రజాశక్తి-రెడ్డిగూడెం : వడ్డెర సంఘ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా రెడ్డిగూడెం మండలం ముచ్చినపల్లి గ్రామానికి చెందిన దేవళ్ళ శివ ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు దేవళ్ళ మురళి ప్రజాశక్తి కి తెలిపారు. సోమవారం నాడు శ్రీ శైలంలో జరిగిన రాష్ట్ర వడ్డెర కార్యవర్గ సమావేశంలో ఈ ఎంపిక జరిగిందని ఆయన తెలిపారు. ఎంతో కాలంగా సంఘం అభివద్ధికి కషి చేస్తున్న శివకు గుర్తింపుగా ఈ నియామకం జరిగిందని ఆయన తెలిపారు.

రోడ్డు ప్రమాదాలపై అవగాహన

ప్రజాశక్తి-మైలవరం: 36వ జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు సందర్భంగా స్థానిక డాక్టర్ లకిరెడ్డి అనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం రోడ్డు భద్రతపై

అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నందిగామ పంచాయతీ రాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సరస్వతి మాట్లాడుతూ గ్రామాలలో కూడా ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని వాటిని నియంత్రించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఇల్లా రవి, ఏఈఈ గిరిధర్, ఏఈ సత్యనారాయణ, మైలవరం పంచాయతీ రాజ్ ఏఈ రమణమ్మ పాల్గొన్నారు.

పశువులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-గంపలగూడెం: జిల్లాలో పాడి పశువుల రైతులను ప్రోత్సహించి పశువుల పెంపకానికి తగిన వనరులు కనిపించటమే ప్రభుత్వ ధ్యేయమని ఎన్టీఆర్ జిల్లా పశుసంవర్ధక శాఖ జైన్ డైరెక్టర్ ఎం హనుమంతరావు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని ఉమ్మడి దేవరపల్లి గ్రామంలో పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా



రైతులకు పలు అంశాలపై సూచనలు చేశారు బహువార్షిక పశుగ్రాసం సాగుపై ప్రత్యేకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తోటకూర ప్రసాద్ , డిడి రమేష్, పశు వైద్యులు అభిలాష్, సిబ్బంది పాల్గొన్నారు. అనుములంకలో గ్రామంలో జరిగిన ఫస్ట్ వైద్య శిబిరంలో 20 గేదెలకు సూడి పరీక్షలు 60 ఆవులకు వ్యాక్సిన్ 393 గొర్రెలు మేకలకు నట్టలు నివారణ మందులను పంపిణీ చేశారు. మొత్తం 595 పశువులు కు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేసినట్లు డాక్టర్ సాయి కష్ణ తెలిపారు. సర్పంచ్ అత్తునూరు దీప్తి రైతులు పాల్గొన్నారు.

మిర్చి పంటల పరిశీలన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని గరికపాడు డాక్టర్ కెఎల్ రావు కృషి విజ్ఞాన కేంద్రం, వ్యవసాయ పరిశోధన స్థానం, ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రామచంద్రుని పేట గ్రామంలో మిర్చి పంటలో క్షేత్ర సందర్శన నిర్వహించారు. ఈ సందర్శనలో వ్యవసాయ పరిశోధనా స్థానం, గరికపాడు శాస్త్రవేత్త డాక్టర్. బి. వెంకటేశ్వర్లు, కె.వి.కె శాస్త్రవేత్తలు డాక్టర్. ఎన్. రాజశేఖర్ (సస్యరక్షణ విభాగం), డాక్టర్. పి. ఎన్. శివప్రసాద్ (సేద్య విభాగము) డాక్టర్ ఐ.వెంకట్ రెడ్డి (విస్తరణ విభాగం) మరియు జగ్గయ్యపేట ఉద్యాన అధికారి టి.వర్ధిని పాల్గొన్నారు. ఈ సందర్శనలో మిరప పంటలోని వడలు తెగులు ఉధృతిని గమనించారు. ఈ సందర్శనలో వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ బి వెంకటేశ్వర్లు ఈ తెగులు యొక్క ప్రత్యేకంగా పూత సమయంలో గమనించడం జరుగుతుందని తెలిపారు. విత్తన శుద్ధి మరియు నెలలో సవరణ మాత్రమే ఈ తెగులను నియంత్రణానికి విత్తే లేదా పాట్లు

సమయములో మాత్రమే అవకాశం ఉంది కనుక తెగులు రాక ముందే రైతు సోదరులు ఈ విధానాల మీద అవగాహన పెంచుకోవాలని శాస్త్రవేత్తలు మరియు అధికారులు సూచన మేరకే మిర్చి సాగు తగు మెలకువలను పాటించాలని ఒకసారి తెగులు గమనించిన తర్వాత సమర్ధవంతంగా నివారించే రసాయన మందులు లేవు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వ్యవసాయ అధికారి బి.అపర్ణ పాల్గొన్నారు.

ఆర్ధిక సాయం

ప్రజాశక్తి-కంచికచర్ల: ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న ఓ పేద విద్యార్థినికి సాయం అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు కంచికచర్ల ఆర్యవైశు ్యలు. నందిగామ మండలం రాఘవాపురం గ్రామానికి చెందిన కూరపాటి జోగయ్య కుమార్తె సాయి ప్రసన్న చెన్నైలోని భారత్ యూనివర్సిటీ లో బీటెక్ చదువుతున్నది. ఆర్యవైశ్యులందరూ 23,516 రూపాయలు సేకరించి కంచికచర్ల లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి సన్నిధిలో, కంచికచర్ల మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో తండ్రి కూరపాటి జోగయ్యకు అందజేశారు.

వ్యవసాయంపై అవగాహన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మండలంలోని షేర్ మహమ్మద్ పేట జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు వ్యవసాయం పైన అవగాహన కల్పించడానికి అగ్రి కనెక్ట్ అనే కార్యక్రమం ద్వారా విద్యార్థులకు వ్యవసాయం మరియు అనుబంధ రంగాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వం ద్వారా రైతులు కందుతున్న వివిధ పథకాలు మరి వాటి యొక్క ఉపయోగాలను విద్యార్థులకు వివరించారు పీఎం కిసాన్ యోజన ఈ పంట పంట నష్టపరిహారం పంటల భీమా

భూసార పరీక్షలు పంట కొనుగోలు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా విద్యార్థులకు పొలం పిలుస్తుంది కార్యక్రమం గురించి వివరించారు అనంతరం మొక్కజొన్న పంటలను సందర్శించి యాజమాన్య పద్ధతులను విద్యార్థులకు వివరించి రైతులతో మాట్లాడారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడి సిహెచ్ భవాని, వర్ధిని, మండల వ్యవసాయ అధికారి వరలక్ష్మి పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

విజయవాడ: నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో విజయవాడ కృష్ణలంకలోని వంగవీటి మోహన రంగారావు నగరపాలక పాఠశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాల దుర్వినియోగం పై అవగాహనా కార్యక్రమాన్ని స్క్రీన్ ప్రొజెక్టర్ ద్వారా మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ గోళ్లమూడి శేఖర్‌బాబు మాట్లాడుతూ మత్తు పదార్థాల జోలికి వెళ్లద్దు అని తెలిసో తెలియక మాదకద్రవ్యాలకు అలవాటు చేసుకుంటున్నారు అని, ఎటువంటి మత్తు పధార్థాలు తీసుకున్నా అవి ప్రాణాంతకమే అని, స్నేహితులు కానీ మరి ఏ ఇతర వ్యక్తులు కానీ మాదక ద్రవ్యాలపై ప్రలోభపెడితే కచ్చితంగా వద్దు అని చెప్పాలని, మత్తు పధార్థాలతో బ్రతుకు దుర్భరం చేసుకోవద్దు అని, మత్తుపదార్థాల వలన ఆరోగ్యం క్షీణించడంతో పాటు సామాజికంగా, ఆర్థికంగా నష్టపోయి కుటుంబ సత్సంబంధాలను కోల్పోతామని తెలిపారు. నీతోడు మానసిక వికాస కేంద్రం జోనల్ కోఆర్డినేటర్ కే ప్రియాంక, విజయరాణి మాట్లాడుతూ యువతను డీ-ఎడిక్షన్ చికిత్స ద్వారా సాధారణ స్థితికి తీసుకొనిరావచ్చు అని ఈ చికిత్స అందించేందుకు 'నవజీవన్ బాల భవన్ సంస్థ వారు నూజివీడు లో బోస్కో డీ-ఎడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేసిందని, 9490492020 ఫోన్ నెంబర్‌ఖు సంప్రదించవచ్చిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గ్రేసమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు బొబ్బా రత్నారావు స్మారక చెస్ టోర్నీ

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

గన్నవరం మండలం ముస్తాబాదకు చెందిన ముస్తాబాద స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషనల్ అకాడమీ వ్యవస్థాపకుడు, చదరంగం అంతర్జాతీయ కోచ్ వీఆర్ బొబ్బా తండ్రి బొబ్బా రత్నారావు స్మారకార్థం ఈ నెల 22వ తేదీన ముస్తాబాదలో చెస్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు అకాడమీ అధ్యక్షుడు బొబ్బా శ్రీనివాస కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బొబ్బా రత్నారావు ఈ నెల 12వ తేదీన మతి చెందగా, ఆయ స్మారకార్థం రూ.1.12 లక్షల నగదు బహుమతితో ఈ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. అయితే ఈ పోటీలలో అకాడమీ ప్రస్తుత, పాత క్రీడాకారులు మాత్రమే పాల్గొనేందుకు అర్హులని స్పష్టం చేశారు. మొత్తం 14 విభాగాలలో చెస్ పోటీలు ఉంటాయని, ఒక్కో గ్రూపులో రూ.8,000 నగదు బహుమతిని అందజేస్తామన్నారు. విజేతలకు ఎమ్మెల్యేలు, ప్రభుత్వ అధికారుల చేతుల మీదగా నగదు బహుమతులను అందజేస్తామని తెలిపారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు 22వ తేదీ ఉదయం 11 గంటలలోగా ముస్తాబాదలోని రామాలయం ఎదురుగా ఉన్న అకాడమీలో రిపోర్టు చేయాలని సూచించారు. పూర్తి వివరాలకు బొబ్బా శ్రీనివాసరావు, మొబైల్ నంబర్ 9247484849ను సంప్రతించాలని కోరారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

పట్టణ సమీపంలోని 65వ జాతీయ రహదారి వెంకట సాయి ఫుడ్ ప్లాజాలో రూమ్ నెంబర్ 203లో 7 గురు వ్యక్తులు పేకాట ఆడుతున్నారు. విషయం తెలుసుకున్న పట్టణ పోలీసులు పేకాట శిబిరంపై దాడి చేసి 7గురు వ్యక్తులు,7 సెల్ ఫోన్లు 1,09,350/- నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్సై వెంకటేశ్వరరావు తెలిపారు.

మంచినీటి బోరు ఏర్పాటు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

మండలంలోని జయంతిపురం గ్రామంలో గత ఐదేళ్లగా రెండో వార్డులో తాగునీటి సమస్య వలన ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని గ్రామస్తులు శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించి పంచాయతీ అధికారులతో మాట్లాడి గ్రామంలో ప్రజలకు త్రాగునీటి సమస్య ఉండకూడదని వారికి ఆదేశించారు. ఈ సందర్భంగా అధికారులు దాహార్తిని చేర్చేందుకు ఒక బోర్‌ను ఏర్పాటు చేశారు. మంగళవారం శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య చేతుల మీదుగా ప్రారంభించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.